# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...




శుక్రవారం 20, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు


## వరద బాధితులకు నెల వేతనాన్ని వితరణగా అందించిన ఎమ్మెల్యేకూనంనేని



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం అయన అందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వరదల వల్ల రాష్ట్రంలో భారీ నష్టం వాటిల్లిందని, రాష్ట్ర ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై వత్తిడి తేవాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పాల్గొన్నారు.



### ప్లాస్టిక్ నిర్మూలన

# ప్రచారానికే పరిమితమా..?



**పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ భూతం నియంత్రణలో అధికారుల విఫలం**

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** ప్లాస్టిక్ నిర్మూలించండి పర్యావరణాన్ని కాపాడాలని అంటూ పురవీధుల్లో ప్రధాన కూడలిలో ప్రచారాలు ముమ్మరంగా చేపట్టి అధికారులు మాత్రం పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ నియంత్రణలో పూర్తిగా విఫలమయ్యారు. విచ్చలవిడిగా విక్రయాలు, వినియోగాలతో ప్లాస్టిక్ భూతం మరింత విస్తరించి పర్యావరణానికి పెను సవాల్ గా మారింది. చిల్లర బడ్డీ కొట్టు దగ్గర నుంచి పెద్దపెద్ద సూపర్ మార్కెట్లలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం పెద్దగా పెరగడంతో ఆ ప్లాస్టిక్ నిర్మూలన ప్రచారం నీరుగారిపోయింది. ప్లాస్టిక్ సంచులు వద్దు కాగితం గుడ్డ కవర్లే ముద్దు అంటూ అనేక స్వచ్ఛంద సంస్థలు వివిధ పాఠశాలల ఆధ్వర్యంలో వినూత్నంగా ప్రచారాలు చేపట్టినప్పటికీ ఆ ప్లాస్టిక్ భూతాన్ని పొలిమేరల వరకు తరిమేసేందుకు ఉన్నతాధికారులు ఎవరు పట్టించుకున్న పాపాన లేదు.

2వ పేజీలో...

## కేంద్ర మంత్రులతో సమావేశయిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల





**ఖమ్మం (సూర్య బ్యూరో):** వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గురువారం ఢిల్లీ లో పలువురు కేంద్రమంత్రులతో సమావేశం అయ్యారు.మొదటగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తో తన కార్యాలయంలో సమావేశమై భద్రాద్రి - కొత్తగూడెం జిల్లాలో నూతన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్, కొత్తగూడెం లో ఎయిర్‌పోర్టుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో ఆయన సమావేశం అయ్యారు. తెలంగాణలో నూతన కోకోనట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా కేంద్రమంత్రిని కోరారు.

2లో



## ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-** నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. గురువారం జిల్లా ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులతో, జిల్లాస్థాయి అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యతా రంగాలను పరిగణలోకి తీసుకొని రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి రుణాలు ఎంతో ముఖ్యమని చెప్పారు. రుణాల మంజూరు తో రైతులు ఆధునిక వ్యవసాయ పరికరాలు కొనుగోలు, వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు.

2లో

# ప్లాస్టిక్ నిర్మూలన ప్రచారానికే పరిమితమా..?

మొదటి పేజీ తరువాయి

అతి తక్కువ ధరలకు లభించే ప్లాస్టిక్ అందమైన రంగులతో మార్కెట్లో విచ్చల విడిగా అమ్మకాలు జరుగుతున్నాయి. వివిధ రంగుల్లో లభించే ప్లాస్టిక్ వస్తువులలో నిలువ చేసే ఆహార పదార్థాలు ఎంతో కలుషితమవుతున్నాయి ప్లాస్టిక్ లో నిల్వంచటం ప్రమాదకరంగా మారుతుందని ప్రధానంగా పిల్లలు ప్లాస్టిక్ వినియోగించడం వల్ల అనర్థాలు తప్పవని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా చిన్నపిల్లలను ఏడుపు మాన్పించేందుకు తల్లిదండ్రులు ఆ పిల్లల ముందు ప్లాస్టిక్ వస్తువులను ఉంచుతారు. ఈ వస్తువుల వలన చిన్నపిల్లలు నాడీ వ్యవస్థ మానసిక ఎదుగుదల పలు లోపాలు తలెత్తుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నప్పటికీ ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించలేకపోతున్నారు ప్లాస్టిక్ వస్తువులు నిలువ చేసిన ఆహార పదార్థాలు విచతులతో విష తుల్యంగా మారుతున్నాయని ఇతర జబ్బులకు ఇవే ప్రధాన కారణమని పలువురు ప్రముఖ వైద్యులు హెచ్చరిస్తున్నప్పటికీ ప్రజలు ఆ హెచ్చరికలను పెడచెవిన పెట్టి ప్రమాదాలు కోరితెచ్చుకుంటున్నారు. రంగురంగుల ప్లాస్టిక్ వస్తువులు వినియోగం వలన అనారోగ్యం పాలు కావడమే కాకుండా ఆ రంగుల ద్వారా అనేక క్యాన్సర్ కారకాలు ఉత్పన్నమవుతున్నాయని వైద్యులు సూచిస్తున్నారు. కొన్ని నాణ్యమైన ప్లాస్టిక్ వస్తువులు వాడటం వలన జరిగే నష్టం లో కొంత మాత్రమే ఉంటుందని అయితే కొన్ని సందర్భాల్లో ప్లాస్టిక్ నాణ్యతను గుర్తించడం కష్టతరం అవుతుందని అన్నారు. ప్రజల్లో ఒకప్పుడు తలెత్తుతున్న హడావుడి ఆహారపు అలవాట్లను అనుసరిస్తూ ప్లాస్టిక్ వస్తువులు నిలువ చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా శరీర భాగాలలో ప్లాస్టిక్ కెమికల్ వెళుతున్నాయని లివర్ మూత్రపిండాల వ్యాధులు సంభవిస్తున్నాయని నిపుణులు చెప్తున్నారు. ప్రధానంగా పర్యావరణానికి విఘాతం కలగటమే కాకుండా ప్లాస్టిక్ వస్తువులను వినియోగించిన తర్వాత విచ్చలవిడిగా భూమిపై పడవేయడంతో ప్లాస్టిక్ కవర్లు భూమిలోకి వెళ్లి ఆ భూమిలో కరగకుండా వేలాది సంవత్సరాలుగా నిలువ ఉండడంతో భూసారం దెబ్బతింటడమే కాకుండా వేసే పంటలు మానవాళికి విషతుల్యంగా మారుతున్నాయని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్లాస్టిక్ నియంత్రణను మహా యజ్ఞంలో కొనసాగితే తప్ప ప్లాస్టిక్ నిర్మూలన మన బాధ్యత అంటూ చేపట్టే ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేధావి వర్గం అభిప్రాయపడుతుంది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని అందుకు సంబంధిత అధికారులు ప్రజలను చైతన్యవంతం పరచాలని కోరుతున్నారు.

# ఏచూరి ఆశయాల సాధనకు కృషి చేద్దాం

## మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళంగి హరికృష్ణ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సీతారాం ఏచూరి ఆశయాల సాధనకు కృషి చేద్దామని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలంగి హరి కృష్ణ అన్నారు. ఇల్లందు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సీతారాం ఏచూరి సంస్కరణ సభ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు అధ్యక్షతన జరిగింది. విద్య సరుకు కాదు అనే అంశంపై జాతీయ సాంకేతిక విద్యా సంస్థ, కురుక్షేత్రలో సీతారాం ఏచూరి చేసిన ప్రసంగం పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలంగి మాట్లాడుతూ సీతారాం ఏచూరి హైదరాబాద్ లో ఆల్ సెయింట్స్ హైస్కూల్లో మెట్రిక్యులేషన్ చేశారని, 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం జరుగుతున్న ఆందోళనల కారణంగా ఆయన ఢిల్లీకి వెళ్ళి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారనీ, అక్కడ సీబీఎస్ఈ పరీక్షలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారని అన్నారు. అనంతరం సెయింట్ స్టీఫెన్ కళాశాలలో ఆర్థిక శాస్త్రంలో బీఏ (ఆనర్స్), జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్రంలో ఎంఏ పట్టా పొందారని తెలిపారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్టు కావడంతో జేఎన్యూలో పీహెచ్డీ లో చేరినా, దాన్ని పూర్తిచేయలేకపోయారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న మోహన్ కందా ఆయనకు సొంత మేనమామ అనీ, సీతారాం ఏచూరి తల్లి కల్పకం, మోహన్ కందాకు తోడబుట్టిన వారని , అమే దుర్గాబాయి దేశముఖ్ శిష్యురాలు అని అన్నారు. ఆమె ప్రముఖ సంఘ సంస్కర్త అని అన్నారు, సీతారాం ఏచూరి జేఎన్యూలో ఉండగా, 1970లో స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ)లో చేరారనీ, 1975లో కమ్యూనిస్ట్ ఉద్యమంలో చేరి మార్క్సిస్టు భావజాలంలో చురుకైన పాత్ర పోషించారనీ .ఆ కాలంలోనే తక్కువ వయస్సులో ఏచూరి ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులుగా ఎదిగారన్నారు. సమర్ధవంతమైన భావవ్యక్తీకరణ, ప్రజల పట్ల అంకితభావంతో ఆయన పనిచేసారన్నారు. ఆయన జీవితం భావితరాలకు ఆదర్శప్రాయం అన్నారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో స్వచ్ఛమైన రాజకీయాలకు పట్టంగట్టి, రాజకీయాల్లో గగనతలాన నిలిచిన మేధావి, రచయిత, ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, ఎస్ఎఫ్ఐ మాజీ అఖిల భారత అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఈ సభలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ్ చరణ్, కళాశాల నాయకులు శ్రావ్య, సుమ, లక్ష్మి, గోపి, రాము తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులతో సమావేశయిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల





మొదటి పేజీ తరువాయి

ఆయిల్ ఫామ్ మీద 28 శాతం దిగుమతి సుంకం విధించి, దేశీయంగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయిల్ పామ్ మీద ఇంపోర్ట్ డ్యూటీ విధిస్తేనే ఆ పంట సాగు చేసే రైతులకు ప్రయోజనం ఉంటుందని చెప్పారు. దిగుమతులను తగ్గించి దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహిస్తే పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యం తగ్గించవచ్చని అన్నారు. ఆ కోవలోనే ఆయిల్ పామ్ కు కు కేంద్రం కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. అలాగే ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేటలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేయాలని కూడా ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రికి తుమ్మల నాగేశ్వరరావు విన్నవించారు. అంతే కాకుండా ఇటీవలి ఖమ్మం జిల్లా వరదల గురించి శివరాజ్ సింగ్ చౌహాన్ తో చర్చించారు, జరిగి నష్టాన్ని కేంద్రమంత్రి కళ్ళారా చూసిన నేపథ్యంలో తగిన మొత్తంలో కేంద్రం నుంచి సహాయం అందజేయాలని కోరారు. అందుకు కేంద్రమంత్రి స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నష్టంపై నివేదిక రాగానే త్వరగా సహాయం అందిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఆయన కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ను కలిసి, తెలంగాణ లో ఎక్కువగా పండే పంటలకు రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చెయ్యాలని కోరారు. అదే విధంగా ఆయన తన ఢిల్లీ పర్యటనలో భాగంగా , ఢిల్లీ లోని భారత మండపంలో జరుగుతున్న ప్రపంచ ఆహార సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో భాగంగా లులు గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ, మోనిన్ ఇండియా ఎండీ జెర్మైన్ అరౌద్, బిఎల్ అగ్రో ఎండీ నవనీత్ రవికర్ లతో పాటు పలు ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యి తెలంగాణ రాష్ట్రంలో లభ్యమయ్యే అవకాశాలను వివరించి, ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడానికి రాష్ట్రానికి రావాలని వారికి ఆహ్వానించారు. అదే విధంగా సదస్సులో భాగంగా భారత్ మండపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ను సందర్శించి రాష్ట్రానికి చెందిన పలు స్టాల్ లను పరిశీలించారు. చివరగా ఆయన న్యూఢిల్లీలోని లీలా ప్యాలస్ హోటల్లో డెలాయిట్ ఇండియా నిర్వహించిన గ్రోత్ విత్ ఇంపాక్ట్ – గవర్నమెంట్ సమ్మిట్ లో పాల్గొని లీడర్స్ టాక్ సెషన్లో భాగంగా "వికసిత్ తెలంగాణ" అంశంపై ప్రసంగించారు.

# ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి

మొదటి పేజీ తరువాయి




అంతర్జాల సేవలు అందుబాటు లేని కారణంగా ప్రజలు పౌర సేవలతోపాటు మారుమూల గ్రామాలలో బ్యాంకింగ్ సేవలు పొందడానికి ఆటంకం కలుగుతుందని, బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్టెల్ సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించుటకు కార్యచరణ తయారు చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకంలో బ్యాంకులు ఖాతాలు ప్రారంభించడానికి అన్ని బ్యాంకులకు లక్ష్యాలు కేటాయించాలని ఎల్ డి ఎం కు సూచించారు. ఐటిడిఏ ద్వారా పెండింగ్లో ఉన్న యూనిట్లపై మంజూరుకు చర్యలు చేపట్టడంతో పాటు నివేదికలు అందజేయాలని చెప్పారు. మత్స్యకారులకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయించాలన్నారు. జిల్లాలోని 23 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాదు నుండి ప్రతి మంగళవారం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇస్తున్నారని, ఆ సందర్భంలోఅన్ని బ్యాంకులు రుణమేళాలు, రెన్యువల్సు నిర్వహించాలని, రైతులకు నూతన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను కోరారు. రైతులు వ్యవసాయానికి మినీ ట్రాక్టర్స్, వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పశుసంవర్ధక శాఖ అధికారి పురందరేశ్వర్, ఎస్సీఈడీ కార్పొరేషన్ సంజీవరావు, ఆర్బీఐ నుంచి పృద్వి, చీఫ్ మేనేజర్ లోన్స్ శ్రీ నివాస్, ఏపీ ఏపీజీవీబీ ఆర్ఎం, ఎంఉదయ్, ఐటీడీఏ ఎస్ ఓ వివిఎన్ భాస్కరరావు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాశాఖ అధికారి ఠాకూర్ రామ్ సింగ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని, వివిధ క్రీడలకై నిర్వహణ నిర్ధారణ అర్హత అండర్ 14 లో అర్హత గల విద్యార్థిని విద్యార్థులను గుర్తించి, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను కొత్తగూడెంలో జరిగే జోనల్ స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 23న మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**టేకులపల్లి, సూర్య ( మేజర్ న్యూస్)–** ఈ నెల 23న టేకులపల్లి మండలం లో పలు అభివృద్ధి పనుల కు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు మండల కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. మండలంలో జరిగే శంకుస్థాపనలకు మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సకాలంలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

# మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి







భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి...

**సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సాగిన మహిళా సంఘం ర్యాలీ...**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** మహిళల కోసం ఏర్పడ్డ చట్టాలను అధ్యయనం చేసి సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ఎస్సై విజయలక్ష్మి కోరారు. ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభ సందర్భంగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా ప్రదర్శన ర్యాలీని ఎస్సై విజయలక్ష్మి ప్రారంభించగా, ర్యాలీ అగ్రభాగాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళతో పాటు జిల్లా ప్రధాన నాయకత్వం నిలిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన చట్టాల పై ప్రతి ఒక మహిళ అవగాహన కలిగి ఉండాలని, మహిళలందరూ ఐక్యంగా తమ హక్కుల కోసం నినదించటం అభినందనీయమన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్నిట్లో సమానంగా నిలుస్తున్నారని, అదే ఈ దేశ అభివృద్ధికి మూలమని అభిప్రాయపడ్డారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖలో అనేక విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని, షీ టీమ్ లతో పాటు సఖి సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల రక్షణ కోసం 24 గంటల పాటు పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని ఆపద వచ్చిన ప్రతి వారు పోలీసులను ఆశ్రయించాలని పోలీసులు వెంటనే స్పందిస్తారని ఆమె హామీ ఇచ్చారు. మహాసభల సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీలో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రేలా నృత్యంతో పాటు కోలాటాలు నిర్వహిస్తూ హక్కుల కోసం నినదిస్తూ పట్టణంలో పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సభను నిర్వహించడం అభినందనీయం అన్నారు.

# సాయిబాబా ఆలయంలో వెయ్యి మందికి అన్నదానం

**అన్నదానానికి రూ 41వేలు అందజేసిన దాతలు**



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్):–** పట్టణపరిధిలో జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో గురువారం నాడు ఉదయం బాబా వారికి అభిషేకం జరిపారు. అనంతరం, స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు అష్టోత్తర నామార్చన జరిపారు. స్వర్గీయ నాదెళ్ల భాస్కర్ రావు జ్ఞాపకార్థం వారి సతీమణి సుభద్ర, కుమారుడు నవీన్ చౌదరి, కుమార్తె సాయి నికిత రూ 41, 427 లు విరాళాన్ని ఆలయ కోశాధికారి కుంచాల రమేష్ కు అందజేశారు. వీరితోపాటు ఆలయ సభ్యులు మందరపు నాగరాజు పాల్గొన్నారు. విరాళం అందించిన దాతలకు బాబా వారి మెమెంటో పుణ్యవస్త్రంతో సత్కరించారు. మధ్యాహ్నం అన్నదానంలో 1000 మంది బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షులు మహేష్ కుమారును కలిసిన గద్దల రమేష్



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర నూతన పిసిసి అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశ భావం వ్యక్తం చేసారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ కమిటీలు మండల కమిటీలు జిల్లా కమిటీలలో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు, ఎక్కువ శాతం అన్ని వర్గాల వారికి పార్టీ పదవులు యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.,దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని మీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో యువతను ప్రోత్సహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వచ్చే స్థానికసంస్థ ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు సర్పంచులు, ఎంపిటీసీలు జడ్పిటిసిలు, టికెట్లు ఇవ్వాలని కోరారు.

# ఐఎఫ్టియు కృషితో ప్రభుత్వ ఆస్పత్రి కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు విడుదల

**యాకుబ్ షావలి, మధుసూదన్ రెడ్డి.**



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)–** ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ జీతాల కోసం జిల్లా కలెక్టర్, ప్రభుత్వ జిల్లా వైద్యాధికారి రవిబాబును పలుమార్లు కలిసి విన్నవించడంతో నేడు ఇల్లందు ప్రభుత్వాసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ జీతాలను విడుదల చేశారని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకోబ్ షావలి, అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డిలు పేర్కొన్నారు. పెండింగ్ వేతనాలను విడుదల కావడంతో కార్మికులు హర్షం వ్యక్తంచేశారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు నాలుగు నెలల జీతాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ ఐఎఫ్ టియు, యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య విధాన పరిషత్, ప్రధాన పర్యవేక్షణ అధికారి డాక్టర్ రవిబాబు తో పాటు, జిల్లా కలెక్టర్ ని కలిసి, జీతాలు లేక కాంట్రాక్టు కార్మికులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరమన్నారు. అన్ని సంఘాలతో పాటు అధికారుల కృషి వల్ల ఈ జీతాలు పడటం సంతోషకరమన్నారు. కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు ఇవ్వాలన్నారు. మెటీరియల్ పేరుతో ఈ జీతాల్లో నుండి కట్ చేయడం సరికాదన్నారు. మెటీరియల్ కు వేరే బిల్లులు పెట్టే విధంగా అధికారులు ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్, కోశాధికారి పెద్ద బోయిన సతీష్, జిల్లా నాయకులు పాయం వెంకన్న వైద్యశాల కార్మికులు ఉమా, సుమలత, వెంకటమ్మ, శ్రీను చందు,సంధ్య, మనీ, నాగమణి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల ఓటర్ల జాబితా పై అవగాహన కార్యక్రమం



**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులకు పంచాయితీ ఎన్నికల ఓటర్ల జాబితా పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించడం జరిగింది. గ్రామ పంచాయతీల కు సంబంధించి వార్డ్ వారీగా ఓటర్ జాబితా ప్రచురించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి మాట్లాడుతూ ఒక కుటుంబానికి సంబంధించిన సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా తయారు చేయడం జరిగిందని తెలియజేసారు. ఏదైనా అబ్జెక్షన్స్ ఉంటే ఈనెల 21వ తేదీ లోపు తెలియజేయాలని ఎంపీడీవో సూచించారు. మధ్యాహ్నం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ తో సమావేశం ఏర్పాటు చేసి వారికి పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా, పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎం. వీరన్న, సబ్ పోస్ట్ మాస్టర్ నాగమనీషా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ మండలి బోర్డును ప్రక్షాళన చెయ్యాలి

**మారగోని ప్రవీణ్ కుమార్ డిమాండ్**




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** పోరాడి సాధించుకున్న తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ను ప్రక్షాళన చేయాలని తెలంగాణా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం శేషగిరి భవన్ లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేర్పుల మల్లిఖార్జున్ అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం లొ అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సంక్షేమ మండలి నీ కార్మిక సంఘాల ప్రతినిధులతో పాలక మండలి నీ నియమించాలని సంక్షేమ పథకాలను ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీ లకు దారాదత్తం చేసే ఆలోచన విరమించుకోవాలని అయన కోరారు సంక్షేమ పథకాలకు కార్మిక సంఘాల లెటర్ హెడ్ తోనే చెయ్యాలని సహజ మరణానికి 5లక్ష లకు, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ 10 లక్షలు, పెంచాలని, వివాహ ప్రసూతి సహాయం రూ 1లక్ష కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలొ ఏఐటీయూసీ జిల్లా గౌరవధ్యక్షుడు ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రం లో కార్మికుల కుటుంబాలు ఆరోగ్యం పరిరక్షణ కోసం ఈఎస్ఐ హాస్పిటల్ కొత్తగూడెంలో 100 పడకలతో ఏర్పాటు చెయ్యాలని, లేబర్ అడ్డల వద్ద కార్మికులకు సెల్టర్ లు మరుగు దొడ్లు ఏర్పాటు చెయ్యాలి అని, కొత్తగూడెం లో డీసీల్ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలి అని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జామాలయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ భవన నిర్మాణకార్మిక సంఘ జిల్లా కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు నాయకులూ సీతారాములు కృష్ణ సురేందర్ రెడ్డి నరసింహారావు చిన్నా మల్లేష్ సత్యనారాయణ తదితులు పాల్గొన్నారు.



## మొహమ్మద్ ప్రవక్త బోధనలు, జీవన విధానం ఆచరణాత్మకం

**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా**



**కొత్తగూడెం,టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** మొహమ్మద్ ప్రవక్త బోధనలు, జీవన విధానం ఆచరణాత్మకమని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా పేర్కొన్నారు. గురువారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అహలేస్తున్నతుల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, బి ఎస్పీ రాష్ట్ర నాయకుడు ఎర్రా కామేష్ , మాజీ కౌన్సిలర్, అహలే సున్నతుల్ జమాత్ పట్టణ అధ్యక్షులు రజాక్, ప్రధాన కార్యదర్శి న్యాయవాది సాదిక్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, జినుగు బాలశౌరి, మొత్కూరి ధర్మారావు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి సాబిర్ పాషా మాట్లాడుతూ అన్ని మతాలు, కులాలు, భిన్న సంస్కృతుల నిలయం కొత్తగూడెం అన్నారు. కొత్తగూడెంలో 16 రాష్ట్రాల ప్రజలు ఉంటున్నారని గుర్తు చేశారు. అన్ని పండుగలు అందరం కలసిమెలసి నిర్వహించుకుంటామని, ముందు ముందు ఇదే సంస్కృతీ కొనసాగించాలని ఆకాంక్షించారు. మొహమ్మద్ ప్రవక్త తన జీవన కాలం లో శత్రువులను క్షమించేవారని, విశాల హృదయంతో ఉండేవరన్నారు. డిఎస్పీ షేక్ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అందరికి ఆదర్శప్రాయం అన్నారు. కొత్తగూడెం లో చక్కటి వాతావరణం ఉంటుందన్నారు. రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి మాట్లాడుతూ కొత్తగూడెం లో గణేష్ ఉత్సవాలు, ముస్లిం పండుగల్లో అందరు కలసి చేసుకుంటారని అన్నారు. ఇక్కడ అంత కలసిమెలసి అన్నదమ్ముల్లా జీవిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు నాగసీతారాములు, జెబీ శౌరి, మోత్కూరి ధర్మారావు చెప్పారు. ఈ సంస్కృతీ కొనసాగించాలన్నారు. ఆన్వర్, గౌస్, మాజీ కౌన్సిలర్ యూసుఫ్, కౌన్సిలర్ ధర్మారావు, దస్తగీర్, రాజ శేఖర్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పామాయిల్ సాగుదారుడికి న్యాయం చేయండి

**ఆయిల్‌ఫెడ్ చైర్మన్‌కు రైతు నాయకుల వినతి**



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–** ఫలం రాని (హాఫ్ టైప్) మొక్కలు తో నష్టపోయిన పామాయిల్ సాగు దారుడి కి న్యాయం చేయాలని తెలంగాణా ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ ఫాం గ్రోవర్స్ సొసైటీ అద్యక్ష కార్యదర్శులు తుంబూరు మహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య లు గురువారం హైద్రాబాద్ లోని ఆయిల్ ఫెడ్ కార్యాలయంలో చైర్మన్ జంగా రాఘవరెడ్డి కి దరఖాస్తు, కోర్టు ఆర్డర్ తో కూడిన వినతి పత్రం అందజేసారు. ఈ వినతిలో వినతి సత్తుపల్లి మండలం నారాయణపురంకు చెందిన పుచ్చకాయల సోమిరెడ్డి కుమారుడు రమేష్ రెడ్డి కి ఆయిల్ ఫెడ్ సరఫరా జేసిన ఆయిల్ ఫాం క్షేత్రంలో ఫలం రాని (ఆఫ్ టైప్) మొక్కలతో నష్టపోయిన విషయం గతంలో ఆయిల్ ఫెడ్ అధికారులకు, ఉద్యాన శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోని పరిస్థితులు నేపధ్యం లో గత్యంతరం లేక హైద్రాబాద్ కోర్టును ఆశ్రయించాము. ఈ కోర్టు విచారించిన అనంతరం సాగుదారుడికి న్యాయం చేయాలని ఆర్డర్ పొందాము. కావున సహృదయంతో నష్టపోయిన రైతు కు సత్వరమే తగు న్యాయం చేయాలని కోరారు. ఇదే విషయాన్ని ఆయిల్ ఫెడ్ ఎండి, ఉద్యాన శాఖ కమీషనర్ యాస్మిన్ కు అందజేసినట్లు తెలిపారు.

## నూతన తహసిల్దార్‌గా ఎన్ నాగ భవాని




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లాలో తహసిల్దార్ల బదిలీలో భాగంగా అశ్వాపురం మండల నూతన ఎమ్మార్వో గా ఎన్ నాగ భవాని బాధ్యతలు చేపట్టనున్నారు. టేకులపల్లి మండలం నుండి అశ్వాపురం తహసిల్దార్ గా బదిలీ అయ్యారు. అశ్వాపురంలో విధులు నిర్వహిస్తున్న బి స్వర్ణ చుంచుపల్లి మండలం ఎమ్మార్వో గా బదిలీ అయ్యారు.

## చెన్నాపురాన్ని దత్తత తీసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ







**మీ ఎమ్మెల్యే మీ ఊరిలో కార్యక్రమానికి శ్రీకారం**

**ప్రజాపాలనలో భాగంగా రచ్చబండ కార్యక్రమం ప్రారంభం**

**అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**రచ్చబండలో అధికారులను ఆదేశాలు జారీ చేసిన జారె**

**అశ్వారావుపేట సూర్య, మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని కన్నాపురం పంచాయతీ చెన్నాపురం గిరిజన గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎంతో ప్రతిష్టాత్మకంగా మీ ఎమ్మెల్యే మీ ఊరిలో అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రజా పాలనలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గిరిజన గ్రామమైన చెన్నాపురాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు దత్తత తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే జారె ప్రకటించారు. అలాగే గ్రామస్తులను అధికారులను గ్రామంలో చెట్టు నీడన కూర్చోబెట్టి నేరుగా గిరిజనులకు అధికారులకు ముఖాముఖి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు వారి సమస్యలకు అధికారుల నుంచి వెంటనే సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరవ్వాలని గ్రామస్తులకు ఉన్న సమస్యలు అధికారుల సమక్షంలోనే పరిష్కరించబడాలని ప్రతి శాఖకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించటానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని అన్నారు. అలాగే ప్రతి సమస్యను డాక్యుమెంటరీ రూపొందించి తనకు అందించాలని తద్వారా ప్రభుత్వానికి నివేదించి నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించడానికి మార్గం సుగమం అవుతుందని నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు ప్రథమ పాత్ర పోషించాలని అన్నారు. నేను అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి విధులు నిర్వహించాలని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, కాంగ్రెస్ నాయకులు చెన్నకేశవరావు, రాంబాబు,సత్యనారాయణ చౌదరి,సత్యనారాయణ పాల్గొన్నారు.

## మరణించిన పోలీస్ అధికారుల కుటుంబాలకు చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ





**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–** దమ్మపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వరస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఎస్సై చీమా , చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ గుండెపోటు కారణంగా మరణించిన ఏఎస్సై శ్రీనివాసరావు కుటుంబాలకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కుల రూపంలో భద్రతా సంక్షేమ నిధి నుండి చేయూత ఫండ్ ద్వారా ఒక్కొక్కరికి రూ 1,లక్షను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరఫున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు,కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్ వినియోదరులకు అవగాహన సదస్సు




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలంలో గత పది సంవత్సరాలుగా వంట గ్యాస్ వినియోగదారు లకు సేవలందిస్తున్న భారత్ గ్యాస్ యాజమాన్య వారి ఆధ్వర్యంలో మండలంలో వంటగ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సదస్సులో భారత్ గ్యాస్ టీం మాట్లాడుతూ మహిళలు గ్యాస్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఈ క్రమంలోనే వంట గదిలో ఉన్న వెంటిలేటర్లు తెరిచి ఉంచాలన్నారు. రాత్రి సమయాల్లో వంట పూర్తి అయిన తర్వాత రెగ్యులేటర్ పూర్తిగా ఆఫ్ చేసి ఉంచాలని అన్నారు. గ్యాస్ లీక్ అవుతుందనే అనుమానం వచ్చినప్పుడు కరెంటు స్విచ్ లు వేయకూడదని తెలిపారు. గ్యాస్ ఆదా కొరకు మహిళలు వంటింటి చిట్కాలలో భాగంగా కొన్ని చిట్కాలను పాటించి వంటగ్యాస్ ను ఆదా చేసుకోవాలన్నారు. ఈ దిశలోనే భారత్ గ్యాస్ వారు సూచించిన సురక్ష పైపులను వాడాలన్నారు. గ్యాస్ లీకేజీ పై ఎటువంటి అనుమానం వచ్చిన గ్యాస్ యాజమాన్యం వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. గ్యాస్ యాజమాన్యం వారికి తెలిపిన వెంటనే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ దిశలోనే నిత్యం గ్యాస్ సరఫరాను ప్రజల ముంగిటకు తెస్తూ గత పది సంవత్సరాలుగా ఎటువంటి అవాంతరాలు లేకుండా సేవలందిస్తున్న భారత్ గ్యాస్ యాజమాన్యం వినియోగదారులకు సేవ చేసే దిశలో కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా భారత్ గ్యాస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మైనార్టీ బాలికల పాఠశాలలో ఖాళీ ఇంగ్లీష్ పోస్టు భర్తీకి ఆహ్వానం



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–** మండల కేంద్రం అశ్వారావుపేటలోని రింగ్‌రోడ్డు సెంటరు లో గల మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో పిజిటి ఇంగ్లీష్ పోస్టు 1 ఖాళీగా ఉందని ప్రిన్సిపాల్ సంగీత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున అర్హులైన మహిళ అభ్యర్థులు ఈనెల 25వ తేదీ లోపు మైనార్టీ పాఠశాలలో దరఖాస్తు సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ పోస్ట్‌కు గాను పీజీలో ఇంగ్లీష్, బిఎడ్ నందు ఇంగ్లీష్, మెథడాలజీ చదివి మూడు సంవత్సరాల అనుభవం గల మహిళ అభ్యర్థులు అర్హులని అన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ విద్యా అర్హతలకు సంబంధించిన పత్రాలతో రెజ్యూమ్ మరియు ఫోటో అందజేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# అన్నప్రాసన వేడుక కార్యక్రమంలో పాల్గొన్న:-

### - వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్



వైరాసూర్యమేజర్ న్యూస్:: వైరా మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ ఈలప్రోలు వెంకటప్పయ్య సింధు దంపతుల పుత్రిక వేదశ్రీ చిన్నారిని ఆశీర్వదించిన వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ద ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలా శ్రీను జాలాది రామకృష్ణ మట్టపల్లి సైదులు ఐలూరు మోహన్ రెడ్డి ఏదునూరి శ్రీను గొల్లపూడి కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్ ముత్యాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీ కార్మికులకు వైద్య పరీక్షలు :





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్**

**సెప్టెంబర్ 19 :** మేజర్ గ్రామ పంచాయతీ కార్మికులకు యం పీ డీ ఓ చంద్రశేఖర్, పంచాయితీ ఈ ఓ నంది శెట్టి నాగేశ్వరావు ల ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత, హి, సేవ లో బాగంగా కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీలో గల ప్రతీ కార్మి కునికి ఆరోగ్య పరీక్షలు చేయించి నట్లు, ఎంపీడీవో చంద్రశేఖర్ ,పంచాయతీ ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు లు మీడియాతో అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో చంద్రశేఖర్, మేజర్ గ్రామ పంచాయతీ ఈవో, నందిశెట్టి నాగేశ్వరరావు, వైద్యులు శ్రీవిద్య, ఏఎన్ఎంలు, ఎల్ డి సి గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ జెన్కోడు ఏఈ గా ఉద్యోగం సాధించిన లచ్చగూడెం యువకుడు....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెం దిన సరికొండ సూర్య గణేష్ రాజు 2017- 18 విద్యా సంవత్సరంలో శ్రీ గ్లోబల్ హై స్కూల్ నందు పదో తరగతి లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణులైనారు. పాఠశాల ఫౌండర్ ఇనుకుల దివాకర్ రెడ్డి ప్రోత్సాహంతో డిప్లమా నందు ఈ ఈ ఈ లో ఉత్తీర్ణత సాధిం చి ,బీటెక్ పూర్తి చేసినారు. మొదటి ప్రయత్నంలోనే టీ యస్ జన్కోలో ఏఈ గా ఉత్తీర్ణత సాధించారు. కృషి ఉంటే సాధించలేనిది ఏమీ లేదు అని నిరూపించిన సూర్య గణేష్ రాజుకు పాఠశాల ఫౌండర్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి అభినందనలు తెలియజేసినారు. పాఠశాల కరస్పాండెంట్ వాహిని తిరుపతి రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియపరుస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభినందించారు.

# పేకాట స్థావరముపై దాడి

### -70,000 నగదు స్వాధీనం

వైరాసూర్యమేజర్ న్యూస్:-మండల పరిధిలోని సోమవారం గ్రామ శివారులలో గల పోలా భాస్కర్ మామిడి తోటలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్, వైరా పోలీసులు కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమిది మంది వ్యక్తులను రూ-70,800 స్వాధీనపరచుకొని ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు కేసు నమోదు చేసినారు.

# వైరాలో మానవ హక్కులు చట్టాలపై శిక్షణ కార్యక్రమం

### -ముఖ్యఅతిథిగా హాజరైన వైరా ఎస్సై -వంశీకృష్ణ భాగ్యరాజ్







వైరాసూర్యమేజర్ న్యూస్::- స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ ఎదురుగా హ్యూమన్ రైట్స్ సొసైటీ కార్యాలయం నందు గురువారం మానవ హక్కులు చట్టాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు హాజరై మాట్లాడుతూ ప్రస్తుత చట్టాలలో కొన్ని మార్పులు చేర్పులు జరిగాయని చేర్పులు జరిగాయని వాటికి అనుగుణంగా ప్రతి ఒక్కరు చట్టాలకు లోబడి ప్రతి ఒక్కరూ పనిచేయాలని, గ్రామాల్లో ఉన్న ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులకు సూచించారు. వివిధ మండలాల నుండి వచ్చిన నూతన సభ్యులకు వారి చేతుల మీదుగా ఐడి కార్డ్స్ అందజేశారు. అనంతరం హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ& బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం,మణి,కన్వీనర్ లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేంద్ర నాథ్,హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మోదుగు వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీ ఐలూరి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కువ్వారపు విజయరావు,జిల్లా అధ్యక్షురాలు కరిశ రమణ, అధ్యక్షురాలు బొల్లెపోగు ప్రేమ కుమారి,ఖమ్మం రూరల్ అధ్యక్షులు మాగం వెంకటేశ్వర్లు,వైరా మండల అధ్యక్షురాలు బుడిగ సునీత, ఉపాధ్యక్షులు ఇనపనూరి నాగార్జున్, కోశాధికారి ఇనపనూరి వెంకటేశ్వర్లు,కొణిజర్ల మండల అధ్యక్షులు కొమ్ము భద్రయ్య, కొణిజర్ల మండల సెక్రెటరీ గొల్లమందల నాగేశ్వరరావు, బోనకల్ మండల అధ్యక్షులు తాళ్లూరు కిరణ్,ఎర్రుపాలెం మండల అధ్యక్షులు నంద్రు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# 3 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఇందిరా డెయిరీ కార్యాచరణ చేపట్టాలి..

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### -ఇందిరా డెయిరీ సభ్యులకు పాడి గేదెల కొనుగోలుకు కార్పొరేషన్ ల ద్వారా రుణ సదుపాయం
### -ఇందిరా డెయిరీ గ్రౌండింగ్ కు వేగంగా కార్యాచరణ.. కలెక్టర్





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** 3 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఇందిరా డెయిరీ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా డెయిరీ పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ విజయవంతంగా నిర్వహణకు గాను పాల ఉత్పత్తి, పాల సేకరణ, మార్కెటింగ్ కి రవాణా కి పకడ్బందీ ప్రణాళిక చేయాలన్నారు. ఇదివరకే డెయిరీ లకు పాల సరఫరా చేస్తున్న వారికి, గేదెల పెంపకంలో అవగాహన ఉన్నవారికి, గేదెల షెడ్డు, పశుగ్రాసం లభ్యత ఉన్నవారికి మరో యూనిట్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో 8 నుండి 10 పాల సేకరణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, కేంద్ర ఏర్పాటుకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ తర్వాత చిల్లింగ్ యూనిట్ కు తరలింపుకు కార్యాచరణ చేయాలన్నారు. 4 నుండి 5 వేల లీటర్ల పాల చిల్లింగ్ సామర్థ్యం గల చిల్లింగ్ యూనిట్ కి భవన గుర్తింపు చేసినట్లు, అట్టి భవనంలో చిల్లింగ్ యూనిట్ కై రెన్నోవేషన్ పనులు చేయాలన్నారు. వాహనాలు వచ్చి వెళ్ళేట్లు రోడ్ల నిర్మాణం చేయాలన్నారు. ఇందిరా డెయిరీ లో సభ్యత్వం కలిగిన 40 వేల మంది సభ్యులకు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల వారిగా విభజన చేసి, ఆయా వర్గాల కార్పొరేషన్ల ద్వారా పాడి యూనిట్ల కొనుగోలుకు రుణ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. పాడి గేదెల యూనిట్ల ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాల చెక్ లిస్ట్ రూపొందించి, గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. లబ్ధిదారులకు ఇదివరకే షెడ్డు, పశు గ్రాసానికి భూమి ఉన్నవారైతే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అధికారులు సమన్వయంతో కార్యాచరణ చేసి, డెయిరీ సక్సెస్ కి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, విజయ డెయిరీ ఉప సంచాలకులు మురళీమోహన్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్టులో భాగంగా బోర్ నిర్మాణము



వైరా.సూర్యమేజర్ న్యూస్::- గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అద్వర్యం లో పర్మినెంట్ ప్రాజెక్ట్ 2024-2025 లయన్ స్టిక్ ఇయర్ లో భాగం గా వైరా లోని బ్రాహ్మణపల్లి నందు గల స్మశాన వాటికు బోర్ నిర్మాణం చేయటం జరిగింది ఈ కార్యక్రమము లో ముఖ్యఅతిథి గా డిస్టిక్ 320E గవర్నర్ లయన్ యారాల ప్రభాకరరెడ్డి పాల్గొని మాట్లాడుతూ డిస్టిక్ లో మొదట గా పర్మినెంట్ ప్రాజెక్ట్ చేసిన గ్రేట్ విజన్ క్లబ్ పీయస్టి లను అభినందించారు పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి వాసులు బోర్ కావాలి అని మురళీకృష్ణ ని సంప్రదించగా 10 మందికి ఉపయోగపడే బోరును వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ సభ్యుల సహకారం తో పర్మినెంట్ ప్రాజెక్ట్ లో భాగం గా బోర్ నిర్మాణం చేసారు బ్రహ్మణవల్లి వాసులు అందరు డాక్టర్ కాపా మురళీకృష్ణ ని అభినందించారు ఈ కార్యక్రమము లో వీడీజి- 2 లయన్ కేవి ప్రసాద్ జీయర్ టి. కోఆర్డినేటర్ లయన్ సతీష్ కుమార్ కోడె జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు డీజ్జేయస్. లగడపాటి ప్రభాకర రావు జడ్సీ ఉంద్రు వరలక్ష్మి సెక్రటరీ జాలా పుల్లారావు ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి సీహెచ్ వెంకటేశ్వరావు సిహెచ్. నాగేశ్వరావు ఏపూరి రాజారావు కౌన్సిలర్ కన్నెగంటి హుస్సేన్, కన్నెగంటి శ్రీనివాస్, నల్లగట్ల తిరుపతయ్య, తోటపల్లి కృష్ణ, తోటపల్లి రాములు, కన్నెగంటి మధు,తోటపల్లి లక్ష్మయ్య, మాగంటి వెంకటేశ్వర్లు తోటపల్లి ప్రభాకర్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీరు విడుదల చేయాలి

## -తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు-**

సాగు నీరు విడుదల చేసి లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోకుండా కాపాడాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపారు. అతి భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువ గండ్లు పడి గత 18 రోజుల నుంచి సాగు నీరు రాకపోవడంతో జిల్లా లో సాగర్ ఆయకట్టు పరిధిలో, పాలేరు రిజర్వాయర్ పాత కాల్వ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడటం తో రైతులు కల్లూరు ఇరిగేషన్ ఆఫీస్ వద్ద ఆందోళనకు పిలుపు ఇవ్వడం తో ప్రభుత్వం తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులను ముందస్తు అరెస్టు, గృహనిర్బంధం చేయడం తో గురువారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయి తీవ్రంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది అని పాలేరు రిజర్వాయర్ సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ గండి మరమ్మతులను సత్వరమే పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల పరిధిలో పంటలు కు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఆగస్టు 15 ప్రారంభం చేసిన సాగు నీరు సాగర్ లింక్ కెనాల్ పూర్తి చేయకపోవడం తో గోదావరి జలాలు అందించే అవకాశాలు లేకుండా పోయాయి అని రాంబాబు అన్నారు. సాగర్ ఎడుమ కాలువ గండ్లు సత్వరమే పూర్తి చేసి సాగు నీరు విడుదల చేసి లక్షల ఎకరాల్లో పంటలు కాపాడాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం మండల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు,మాడపాటి వెంకట్ సంక్రాంతి పురుషోత్తం, పారుపల్లి శ్రీనాధ్, మల్లెంపాటి ప్రసాద్, గుడిమెట్ల మోహన్ రావు, గుడిమెట్ల రజిత, తోట కృష్ణవేణి, పాసంగులపాటి చలపతిరావు యనమద్ది రామకృష్ణ వడ్లమూడి మధు ఎస్ కె పాషా, ఎస్ కె బాబు ,చిత్తారు మురళి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు భ్రమలు కల్పిస్తున్న పాలకులు..

## -హామీల అమలుకు పోరాటాలు చేయాల్సిందే.. సీపీఐ(ఎం)..

## -సింగరేణి శాఖ కార్యదర్శిగా అన్నావరపు కృష్ణ, కేలోత్ రవి..






**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్19) అధికారం కోసం ఇచ్చిన హామీల అమలులో కేంద్ర రాష్ట్ర పాలకులు భ్రమలు కల్పిస్తు న్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. క ారేపల్లి శాఖ1,2 ల మహాసభలు గురువారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో తలారి దేవప్రకాశ్ అధ్యక్షతన జరిగాయి. ఈ సభలో కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయక ప్రజల తీరస్కరణకు గురైందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలుకు కొర్రీలు పెడుతూ లబ్ధిదారులను తగ్గించే ఎత్తుగడ వేస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో రూ.2లక్షల రుణమాఫీ పై ఆశలు కల్పించి నేడు కుటుంబానికి రూ.2 లక్షలు, భూమి పట్టా బుక్, రూ.2 లక్షల పైబడిన పైకం కట్టాలనే షరతులు పెట్టి రైతాంగాన్ని మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఖరీఫ్‌సీజన్ సగం పూర్తి అయినా రైతు ఖాతాలలో రైతు భరోసా పైకం జమ చేయలేదని, దానికి భూమి ఎకరాల కటఫ్ అంటూ కొర్రీలు పెడుతున్నారన్నారు. సాగుచేస్తున్న ప్రతి ఎకరాకు రైతుభరోసా ఇవ్వాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రజాసమస్యలను గాలికికొదిలి, ప్రజల మధ్య విద్వేషాల పెంపుపైనే దృష్టి ఉందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో బడుగు బలహీన వర్గాలు, ముస్లింలపై దాడులు సాగిస్తుందని విమర్శించారు. మండల కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో తాత్సర్యం చేస్తే బీఆర్ఎస్ కుపట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. అనంతరం కారేపల్లి1,2 కార్యదర్శులుగా అన్నావరపు కృష్ణ, కేలోత్ రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కే.ఉమావతి, ముండ్ల ఏకాంబరం, ముక్కాసీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు, కరకపల్లి రాయమల్లు, ఎస్‌కె.బందేలి, వై.రాధ, నాగమణి, ఇల్లంగి పిచ్చయ్య, తుపాకుల దర్గులు, శనగ రాంబాబు, కే.రవి, ఎస్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు 15 క్వింటాళ్ల బియ్యం అందజేత

## - ఎమ్మెల్యేకి అందించిన పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఖమ్మం వరద బాధితుల సహాయార్థం మన ఖమ్మం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ ల పిలుపుతో పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 15 క్వింటాల బియ్యాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి తరలించి అందజేశారు. పెనుబల్లి కాంగ్రెస్ పార్టీనాయకులకు ఎమ్మెల్యే రాకమయి,కాంగ్రెస్ నేత మట్ట దయానంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎవరికి తోచిన సహాయం అందించి అండగా నిలబడి మన ఖమ్మం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.



ఈ కార్యక్రమంలో బొర్రా కోటేశ్వరరావు, మల్లెల రాజా, చిలక బత్తుల చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గంగదేవిపాడు గణేష్నుడు

## - బహుజన గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శోభయాత్ర





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

గంగదేవి పాడు గ్రామంలో గణేష్ నిమర్జన శోభయాత్ర అంగ రంగ వైభోగంగా నిర్వహించారు. వినా యక చవితి నవరాత్రులు ఉత్స వాలను గంగదేవిపాడు గ్రామంలో ఘనంగా ముగిసాయి. చంద్రు నా యక్ మెమోరియల్ ట్రైబల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బానోతు జగన్ ఆధ్వర్యంలో బహు జన గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన గణనాథుడు తొమ్మిది రోజులు పూజలు అందుకొని గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. మండప కమిటీ వారు గణేష్ శోభయాత్ర ఉత్సవాన్ని వినూత్న రీతిలో ఏర్పాటు చేశారు. రాజమండ్రి కళాకారులచె ప్రదర్శించిన కళలు, దేవతా మూర్తుల వేషధారణలు గణేష్ శోభాయాత్రలో ప్రత్యేకత అంతరించ ంకుంది. కళాకారులు చేసిన ప్రదర్శనలు భక్తులకు కనువిందు చేశాయి. ఉగ్రరూప ఖాళీమాత, కాంతారా, గ్రామ దేవతల వేషధా రణతో కళాకారులచే ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలతో గణేష్ శోభయాత్ర దేదీప్యమానంగా వెలుగొద్దుతూ గంగదేవి పాడు గ్రామంలోని వీధుల్లో గణేషుడు శోభయాత్రలో భక్తులకు కనువిందు చేశాడు. సాంప్రదాయ పద్ధతిలో రాజమండ్రి కళాకారుల దేవతా మూర్తుల వేషధారణలతో నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి. గంగదేవి పాడు పురవీధుల్లో గణేష్ నిమర్జనం యాత్రలో భక్తుల కేరింతలు, నృత్యాలతో ముందుకు సాగుతూ గంగాదేవి పాడు గ్రామ భక్తులు వీడ్కోలు పలికారు.

# క్రీడలను ప్రారంభించిన కల్లూరు ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 19 :**

మండల స్థాయి పాఠశాలల క్రీడలు బాలికల విభాగము నుండి ప్రారంభించి విజయవంతంగా ముగించటం జరిగినది ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి , ప్రభాకర్ చౌదరి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జొన్నలగడ్డ నాగలక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ మోదుగు వెంకటేశ్వరరావు ,కల్లూరు మండల కార్యదర్శి ఎం చిన్నబాబు, నిర్వాహన కార్యదర్శులు బి బీమా పసుపులేటి వీరరాఘవయ్య వ్యాయామ ఉపాధ్యాయులు జి రమాదేవి కె రాధాకృష్ణ సతీష్ తులసి అలాగే వివేక్ బి శ్రీనివాస్ సీనియా క్రీడాకారులు తోడ్పాటు అందించడం జరిగినది గురువారం జరిగిన విజేతల వివరాలు. అండర్ 17 ఇయర్స్ వాలీబాల్ ఫస్ట్ ప్లేస్ గోస్ టు సోషల్ వెల్ఫేర్ సెకండ్ ప్లేస్ గోస్ట్ గవర్నమెంట్ హై స్కూల్ కల్లూరు అండర్ 14 ఇయర్స్ వాలీబాల్ ఫస్ట్ ప్లేస్ సోషల్ వెల్ఫేర్ సెకండ్ ప్లేస్ జెడ్పీఎస్ఎస్ చెన్నూర్ అండర్ 17 ఇయర్స్ కబాడీ ఆశ్రమ హై స్కూల్ కల్లూరు ఫస్ట్ ప్లేస్ సెకండ్ ప్లేస్ సోషల్ వెల్ఫేర్ కల్లూరు జూనియర్ గర్ల్స్ కబడ్డీ ఫస్ట్ ప్లేస్ సోషల్ వెల్ఫేర్ సెకండ్ ప్లేస్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కల్లూరు కోకో 17 ఇయర్స్ గ్రూప్ ఫస్ట్ ప్లేస్ సోషల్ వెల్ఫేర్ సెకండ్ ప్లేస్ చిన్నకోరుకొండి అండర్ 14 ఇయర్స్ గర్ల్స్ ఫస్ట్ ప్లేస్ సోషల్ వెల్ఫేర్ కల్లూర్ సెకండ్ ప్లేస్ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల కల్లూరు ఈరోజు నిర్వహించినటువంటి ఆటలు కోకో కబడ్డీ వాలీబాల్ ఈ మూడు అంశాలను పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగినది రేపు మరల బాలురకు పోటీలు నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచినటువంటి క్రీడాకారులను కల్లూరు మండల టీం కి ఎంపిక చేయుచున్నాము లో కల్లూరు మండల విద్యాశాఖ వ్యాయామ విద్యా విభాగం మండల విద్యాశాఖ అధికారి ఎం దామోదర ప్రసాద్ మండల కన్వీనర్ పత్తిపాటి నివేదిత టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీస్ బి బీమా పసుపులేటి వీర రాఘవయ్య వివరాలను తెలియజేశారు.

సూర్య
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

# ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-మార్కెట్ లో డిమాండ్ ఉన్న వ్యాపారాలను ప్రారంభించాలి
-మండల సమైఖ్య భవనంలో వెంటనే అదనపు టాయిలెట్ నిర్మాణానికి చర్యలు
-ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందే దిశగా కృషి
-కూసుమంచి మండల సమైఖ్య భవనంలో జీవన జ్యోతి మండల సమాఖ్య 18వ వార్షిక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కూసుమంచి మండల ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల సమైఖ్య భవనంలో నిర్వహించిన జీవన జ్యోతి మండల సమాఖ్య 18 వ వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మహిళా సంఘాల యొక్క ప్రాముఖ్యత, మహిళా సంఘాలు పాటించాల్సిన పంచ సూత్రాలు, తదితర అంశాలను వివరించారు. మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా అందే రుణాలతో వ్యాపారాలు చేసి లాభాలు పొందాలని, దీని వల్ల మహిళలు ఆర్థికంగా స్వావలంభన సాధిస్తారని అన్నారు. మార్కెట్ లో ప్రస్తుతం డిమాండ్ ఉండి పెట్టుబడి పెడితే నడిచే, మంచి లాభాలు వచ్చే వ్యాపారాలను మహిళా సంఘాలు ఎన్నుకోవాలని, లాభదాయక వ్యాపారాలపై చర్చించుకునేందుకు మహిళా సంఘాలు రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించు కోవాలని అన్నారు. మనం ప్రారంభించే వ్యాపార యూనిట్ మన దగ్గర లాభాలతో నడుస్తుందో లేదో ముందస్తుగా పరిశీలించుకోవాలని, అలాగే అందుబాటులో ఉన్న వనరులకు కొంత తోడ్పాటు అందిస్తే వచ్చే లాభాలను సైతం పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వ్యాపారాలు ప్రారంభించే సమయంలో, అందులో గల అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన పెంచుకునే ప్రయత్నం చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలుగా మనల్ని నలుగురు ఆదర్శంగా తీసుకోవాలని





అన్నారు. సమాజం అభివృద్ధికి సైతం మహిళా సంఘాలు దోహదపడాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే అడ్డుకోవాలని, గంజాయి, డ్రగ్స్ వినియోగంపై సమాచారం అందితే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. రాబోయే మండల సమైఖ్య సమావేశాల్లో వైద్య అధికారులు, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు వస్తారని అవసరమైన సమాచారం, సందేహాలు అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి 60 శాతానికి పైగా బిల్లులు చెల్లించామని, మరో 15 రోజుల్లో పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మండల సమైఖ్య భవనంలో అదనపు టాయిలెట్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు రూపొందించి, పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఏపిఎం ను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష నిర్వహించి వెనుకబడిన వారిపై శ్రద్ధ వహిస్తూ వారి విద్యా ప్రమాణాలు పెరిగే దిశగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరిగ్గా హాజరు కాకపోతే మహిళా సంఘాల సభ్యులు వెంటనే ఎంఈఓ లకు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థికి పాఠ్యాంశాలు అర్ధమయ్యే విధంగా తరగతి గదిలో బోధించే విధానాన్ని మార్పు వచ్చేలా కృషి చేస్తున్నామని, ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని అన్నారు.ప్రైవేట్ కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, మంచి నైపుణ్యం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నారని, ప్రస్తుతం ఉన్న లోపాలను సైతం సవరించే





దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించాలని కలెక్టర్ కోరారు. అంతకుముందు కలెక్టర్, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో బిఎన్ఆర్ నాటుకోళ్ల ఫామ్, గట్టు సింగారం లో మిల్క్ డెయిరీ లకు ప్రారంభోత్సవం చేశారు. యూనిట్ ప్రారంభానికి కారణం, అనుభవం, యూనిట్ లో ఖర్చు, శ్రమ, ఎంత ఆదాయం వస్తున్నది, మార్కెటింగ్ తదితర విషయాలన్నీ అడిగి తెలుసుకున్నారు. జుజ్జుల్ రావుపేట లోని నాటు కోళ్ళ ఫారం ప్రోప్రయిటర్ రాణి, నాటుకోళ్ల ఫారం తో పాటు, డెయిరీ, రొయ్యల చెరువు, ఆర్గానిక్ పద్దతిలో వరి సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటు కోడి పిల్లలు ఎక్కడి నుండి తెస్తున్నది, వ్యాధి నియంత్రణ కోసం చర్యలు, దాణా, అగుతున్న మొత్తం ఖర్చు, మార్కెటింగ్ ఎక్కడ చేస్తున్నది, ఎంతమేర ఆదాయం పొందుతున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటు కోళ్ళ పెంపకం, రొయ్యల చెరువు, డెయిరీ యూనిట్లు, ఆర్గానిక్ వరి వ్యవసాయం ఒక దానికి ఒకటి సంబంధం ఉన్న యూనిట్లు చేపట్టడంపై కలెక్టర్ అభినందించారు. జిల్లాలో 10 మంది ఆసక్తి గల, ఖచ్చితంగా యూనిట్లు నెలకొల్పే వారిని గుర్తించి, అవగాహన, స్ఫూర్తి కోసం రాణి వద్దకు పంపే ప్రణాళిక చేయాలని డిఆర్డీవో ని కలెక్టర్ ఆదేశించారు. యూనిట్ల ఇన్సూరెన్స్ ప్రక్రియ కు చర్యలు తీసుకోవాలని, ప్రకృతి విపత్తులు, ప్రమాదాల వల్ల నష్టం కలిగితే, ఇన్సూరెన్స్ తో ఊరట లభిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ సురేష్, అధికారులు, డిఆర్డీఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

# యూడైస్ పోర్టల్‌లో సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
-ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు గుడ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పన
-ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణ
-యూడైస్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్)లో విద్యా సంస్థల సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లో యూడైస్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. పాఠశాలలకు, కళాశాలలకు సంబంధించిన సమాచారం ఆన్ లైన్ లో యుడైస్ లో నమోదు చేసే ప్రక్రియ , తదితర వివరాలను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, ఉన్నత పాఠశాలలు, కళాశాలల సంపూర్ణ సమాచారాన్ని యుడైస్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని కూడా తప్పనిసరిగా అందజేయాలని, సరైన సమాచారం సేకరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. యుడైస్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసేందుకు అవసరమైన సమాచారాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అధికారులకు అందజేసి సంపూర్ణంగా సహకరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలోని స్కూల్ బస్సుల డ్రైవర్లందరికీ ట్రాఫిక్ నియమ నిబంధనలు, చిన్నపిల్లలు వాహనంలో ఉన్నప్పుడు పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ప్రైవేటు పాఠశాలల డ్రైవర్లకు హెల్త్ చెకప్ నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే డ్రైవర్లందరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేవో చెక్ చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో గుడ్, బ్యాడ్ టచ్ లపై టీచర్లు పిల్లలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల మూడవ శనివారం పాఠశాలలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, తరగతి గదులలో టీఎల్ఎం ప్రకారం విద్యాబోధన జరగాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మోడల్ పాఠశాలలో పోటీ పరీక్షలకు సన్నద్ధం






అయ్యేందుకు విద్యార్థులకు అవసరమైన మెటీరియల్స్, ఇతర శిక్షణ అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, డి.డి. సోషల్ వెల్ఫేర్ కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఆర్.సి.ఓ.లు, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, ప్రోగ్రామ్ అధికారి రామకృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో వ్యక్తి మృతి

## -మృతుడు బొర్రా సత్యన్నారాయణ (47)



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ సెప్టెంబర్ 19 :** మండల పరిది తాళ్లూరు గ్రామానికి చెందిన బొర్రా సత్యన్నారాయణ తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందారు .సత్యన్నారాయణకు భార్య రమణ (అంగన్వాడీ టీచర్) ,కుమారుడు మురళీకృష్ణ, ఉమ ఉన్నారని, కుటుంబ సభ్యులు తెలిపారు.

## ముత్తమాల అనసూయమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన పసుమర్తి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ 19 :** పట్టణం డబల్ బెడ్ రూమ్ కాలనీలో ముత్తమాల రామదాసు గారి మాతృమూర్తిము త్తమాల అనసూయమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు, మాజీ వార్డు సభ్యులు దయాల కిషోర్ దత్, బొల్లె పోగు రవి, అద్వానీ కాలనీవాసులు పాల్గొన్నారు.

## నా మనసు పూర్తిగా(ఇష్టంగానే)నా చిన్న కొడుకుకి కానుక కింద నా భూమి రాసిచ్చాను..

### -పెద్దోళ్ళు ఇద్దరూ మంచి చెడులు (నా బాగోగులు)చూడట్లేదు

### -విలేకరుల సమావేశంలో వృద్ధ తల్లి గోడు వెళపోసుంకుంది..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 19) మండలంలోని భాగ్యనగర్ తండకు చెందిన వృధ తల్లి విలేకరుల సమక్షంలో నా ఇష్టంగానే,నా బాగోగులు చూస్తున్న నా చిన్న కొడుకు కి గిఫ్ట్ కింద 4 ఎకరాల వ్యవసాయ భూమి రాసిచ్చా..నని ఓ వృద్ధ తల్లి తన ఆవేదనను విలేకరుల ముందు గురువారం చెప్పుకుంది. వివరాల్లోకి వెళితే..భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన ఆలోతు జీజా తన భర్త చనిపోవడంతో..భర్త పేరు పై పేరుపల్లి రెవెన్యూ పరిధిలోని అప్పాయి గూడెం మోరి,ఇల్లందు రైల్వే ట్రాక్ ప్రక్కన గల సర్వే నంబర్ 56/ఉ/2 లో 5 ఎకరాల పట్టా భూమి తన పేరా పట్టా అయ్యింది. తనకు ముగ్గురు కుమారులు చందా, రామచందర్,మోహన్ లు ఉండగా..పెద్ద కొడుకు చందాకు ఒక ఎకరం భూమి పట్టా చేయించామని,రెండో కుమారుడు రామచందర్ కు తన భర్త బాలు సింగరేణి ఉద్యోగం పెట్టించామని,చిన్న కుమారుడికి ఏమి ఇవ్వలేదని,అయినా..నా బాగోగులు నా చిన్న కుమారుడు మోహన్ చూసుకుంటున్నారని తల్లి తన ఆవేదనను వ్యక్తం చేసింది.పెద్దోళ్ళు ఇద్దరూ తనను పట్టించుకోకుండా తన పేరా ఉన్న5ఎకరాల వ్యవసాయ భూమిపై కన్ను పడిందని,ఎన్నిసార్లు పంచాయితీ పెట్టించి పెద్దమనుషుల సమక్షంలో భూమి పంపకం చేస్తానని చెప్పినా వాళ్లు పట్టించుకోకుండా మొత్తం భూమి కావాలని గొడవకు దిగుతున్నారని,ఈ క్రమంలోనే తన బాగోగులు చూసుకుంటున్న చిన్న కొడుకుకు గిఫ్ట్ కింద 4 ఎకరాల వ్యవసాయ భూమిని రాసిచ్చి పట్టా చేయించానని పేర్కొంది.పెద్ద మనుషుల సమక్షంలో తన బాగోగులు చూసుకుంటానని మిగిలిన ఇద్దరు కొడుకులు ఒప్పుకుంటే.. 4 ఎకరాల భూమిని వాటాలు చేసి పంపకాలు చేస్తానని తెలిపింది.

# కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర ఆటో యూనియన్ బహిరంగ సభను జయప్రదం చేయాలి....

### -ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.....

### -ఆటో యూనియన్ అధ్యక్షులు ఉపేందర్.



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 19)మండలంలో కొద్ది గొప్పో చదువుకొని ఆటో కొనుక్కొని జీవనాధారం చేస్తున్న ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22 23వ తేదీలలో కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆటో,క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని కారేపల్లి క్రాస్ రోడ్ ఆటో యూనియన్ అధ్యక్షులు కాంచాని ఉపేందర్ కోరారు. గురువారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ అడ్డా వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న కార్మికులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆటోవాలాలకు కేవలం 400 రూపాయల రోడ్డు టాక్స్ ను రద్దుచేసి అన్ని రకాల టాక్సను పెంచి ఆటో డ్రైవర్ల నడ్డి విరిచిందని ఆరోపించారు. గత కొద్దిరోజుల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బస్సులలో ఉచిత ప్రయాణాన్ని కల్పించడం వల్ల తాము జీవనాధారం కోల్పోయామని మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో క్యాబ్ డ్రైవర్ లను ఆదుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి పన్నెండు వేలు అందించాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటోలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు. యాక్సిడెంట్ బీమా 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు సైతం వర్తింపజేయాలన్నారు. అర్హులైన ఆటో డ్రైవర్ల అందరికీ ఇందిరమ్మ ఇళ్ల, 60 ఏళ్లు పైబడిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ రాష్ట్ర మహాసభలో ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొననున్నారని,ఈ బహిరంగ సభకు ఆటో యూనియన్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు బొమ్మల కృష్ణ,గంగాధరని రవి,బానోత్ సత్యం,రేఖా ప్రసాద్,షేక్ ఖాదర్, గణిపాక శ్యాము, ఎస్ కృష్ణమూర్తి,బానోతు రాంపండు,గంగాధరని సతీష్,మంగపట్నం సందీప్,చిలుముల వీరయ్య,చిప్పలపల్లి సాగర్,బట్టు కుమార్,బట్టు శ్రీను,మాలోత్ భావ్ సింగ్, పాలెపు భద్రం, పాల్గొన్నారు.

# ఇ ఇ కార్యాలయం ముందు సాగునీటి కోసం ఆందోళన చేస్తున్న పలు రాజకీయ పార్టీల నాయకులు

### - కల్లూరు ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న రైతులు నాయకులు

### - సాగునీరు అందించి పంటలను కాపాడాలని ఇ ఇకి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

### - నీళ్ళిచ్చి రైతుల ఆత్మ హత్యలు ఆపండి, - రైతు లేనిదే రాజ్యం లేదు

### - సీ పీ యం పార్టీ సీనియర్ నాయకులు తాతా భాస్కర్ రావు

### - తెలుగుదేశం సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేసిన రైతులు





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 19 :** కల్లూరు జల వనరుల శాఖ డివిజన్ పరిధిలో వాన కాలం సీజన్లో సాగు చేసిన వరి పైరు కు తక్షణమే సాగునీరు అందించి పంటలను కాపాడాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, కల్లూరులో గురువారం జల వనరుల శాఖ ఇ ఇ ,ఆర్డిఓ కార్యాలయం ముందు టిడిపి సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో పలువురు రైతులు ఆందోళన నిర్వహించారు .ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు తాత భాస్కరరావు, టిడిపి జిల్లా నాయకులు కాకర్ల రంగారావు, జాస్తి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ,సాగర్ కాలువ కు గండ్లు పడటంతో గత 20 రోజుల నుంచి నీరు అందకు పొట్ట దశలో ఉన్న వరి పైరు ఎండిపోయే దశకు చేరుకుందన్నారు .గండ్లు పూడ్చివేతలో ప్రభుత్వం అలసత్వంతో వరి పైరుకు కాలువలు ద్వారా నీరు అందని పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది వర్షబావ పరిస్థితి ఈ ఏడాది సాగర్లో నీరు కాలువలపై పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన కూర్చోవేటంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి మరో కారణం అని వారు పేర్కొన్నారు. సాగునీటి ఎద్దడి ఏర్పడి చేతికి వచ్చే సమయంలో వరి పైరు ఎండిపోతుందని వారు వివరించారు .ఇప్పటికే పూర్తిస్థాయిలో రైతులు వరి పైరు పూర్తిస్థాయిలో కాల్వపై పడిన గండ్లు పూడ్చివేతలు తీవ్రమైన జాప్యం ఏర్పడుతుందని వారు విమర్శించారు. ఒకవైపు తుఫాన్ తో వరి పొలాలు నష్టం కాగా మరో వైపున గండ్లు పూడ్చని ఫలితంగా సాగునీటి ఎద్దడి ఏర్పడి పంట నష్ట పోవలసి వస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు .ఇప్పటికే వారిపై మదిర బ్రాంచ్ కాల్వ పరిధిలో పలు గ్రామాల్లో వరి పైరు ఎండిపోయిందని వారు తెలిపారు. తక్షణమే సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని, టిడిపి సిపిఎం రైతు సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర సర్కారును డిమాండ్ చేశారు .స్థానికంగా జల వనరుల శాఖ కల్లూరు డివిజన్ ఆర్డీవో కార్యాలయాల ముందు ఒక గంటకు పైగా వారు ఆందోళన నిర్వహించే ఈ సందర్భంగా జల వనర్లు శాఖ ఇ ఇ లక్ష్మీనారాయణ ఆర్డీవో కార్యాలయంలో డీఏవో రమేష్ లకు వారు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు రైతులు పోట్రు శ్రీనివాసరావు, కట్టా గోపాలరావు ,రావి సూర్యనారాయణ ,మండేపూడి బసవయ్య బీరవల్లి పుల్లయ్య, గోసు కృష్ణ ,రమణ, పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సమ్మయ్య కుటుంబానికి ఐజెయు నేతల పరామర్శ

### -సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన వార్త స్టాఫ్ రిపోర్టర్ అబ్బుగోని సమ్మయ్య కుటుంబ సభ్యులను టి యు డబ్ల్యూ జే (ఐ జే యు )నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాంనారాయణ మాట్లాడుతూ, పాత్రికేయుడుగా సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని అన్నారు. మొదటినుంచి ఒకే సంస్థలో పని చేస్తూ ఆ సంస్థ అభిమానాన్ని చూరగోన్నారని ఆయన ప్రశంసించారు. ఖమ్మం నగరం లోని ముస్తఫా నగర్ లోని సమ్మయ్య ఇంట్లో కుటుంబ సభ్యులను కలిసి యూనియన్ తరపున 13,500 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కోశాధికారి జనతా శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ , టి యు డబ్ల్యూ జే ఐజేయు నగర కమిటీ కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, నాయకులు జనార్ధనాచారి ,ఏలూరు వేణుగోపాల్ ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# కామేపల్లిలో ప్రారంభమైన మండల స్థాయి క్రీడలు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

క్రీడలు మానసిక వికాసానికి శరీరక దృఢత్వానికి తోడ్పడు తాయని కామేపల్లి తాహసిల్దార్ సుధాకర్, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎస్సై సాయి కుమార్ లు వెల్లడించారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ హైస్కూల్ లో మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. హై స్కూల్ హెచ్ఎం శైల అధ్యక్ష తన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు తోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ఉత్తమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ రామారావు,పీడీ కొండలరావు, మండల పాఠశాలల పీఈటీలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని భాషితనగర్ గ్రామ పం చాయతీకి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు అనారోగ్యంతో మృతిచెందగా కామేపల్లి మండల కామేపల్లి మండల పంచాయతీ వర్కర్లందరూ లక్ష్మణ్ కుటుం బానికి 5000 ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్లు అధ్యక్షులుఏం మల్లికార్జునరావు. ఉపాధ్యక్షులు శిలపాక శేషయ్య. టీ అనంత రాములు రామకృష్ణ. వీరన్న. రాంజీ మిషన్ భగీరథ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ కొండ చిలువ హతం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని మోటాపురంలో కొండ చిలువను రైతులు చం పారు.వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం లో భూక్యా వెంకట్ రాములు అనే రైతు గురువారం తమ పత్తి పొలంలో పని చేస్తుం డుగా...ఒక్కసారిగా కొండ చిలువ కలకలం రేపింది. ఉలిక్కిపడ్డ రైతు ఆరుపులు,కేకలు వేయటంతో చుట్టు ప్రక్కల ఉన్న రైతులు వచ్చి భారీ కొండ చిలువ ను చంపే శారు.దాదాపు 15 అడుగులు పొడవు,40 కేజీల బరువు ఉంటు ందని స్థానికులు పేర్కొంటున్నారు.

# ఒకే కుటుంబం...ఒకే వార్డులో ఓట్లు

## -అభ్యంతరాలు పై ఫిర్యాదు చేసుకోవచ్చు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య తెలిపారు. మండల పరిషత్ కార్యాలంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల నాయకుల తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటింటా సర్వే జరుగుతుందని అన్నారు.ఒకే కుటుంబంలో ఉన్న వారు వేరే వార్డులోకి వెళ్లినప్పుడు ఎక్కువ సభ్యులు ఉన్న వార్డులోకే ఇతరులను కూడ మారుస్తారని అన్నారు. కుటుంబం లోని సభ్యులు అంతా ఒకే వార్డులో ఉండే విధంగా అవకాశం కల్పించారని అన్నారు. కాగా తమ అభిప్రాయాలు తెలుసుకోకుండా తమ్మ ఓట్ల ను ఏకంగా వార్డులను మార్చేశారని పలు పార్టీల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు.చాలా చోట్ల మృతి చెందిన ఓటర్లు ఇంకా జాబితాలో వస్తున్నాయని అన్నారు. అదే విదంగా వివాహాలు జరిగి వెళ్లి చాలా కాలం అయిన తర్వాత కూడా ఇక్కడే ఓటర్లుగా ఉన్నారని ఫిర్యాదులు చేశారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి శివ వివిధ రాజకీయ పార్టీల నాయకులు కేవీరెడ్డి,కర్నాటి భానుప్రసాద్,పసుమర్తి శ్రీనివాస్,గొడవర్తి నాగేశ్వరరావు,ఏటుకూరి రామారావు,ఉన్నం బ్రహ్మయ్య,పగిడికత్తుల రామదాసు,పగిడికత్తుల వెంకటేశ్వర్లు,తిరపయ్య ఎండి వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మండల క్రీడాపోటీలు

## -క్రీడా పోటీల్లో ప్రారంభించిన ఎంఈఓ వై. ప్రభాకర్







**మధిర , సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక ప్రభుత్వ టీవీఎం ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ క్రీడా జెండాని ఎగరవేసి ప్రారంభించారు.ఈ క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిలుగా ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ షఫీఉల్లా పాల్గొన్నారు. కోకో,కబడ్డీ, వాలీబాల్ పోటీలకు మండలంలోని 18 ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ, వై.ప్రభాకర్ క్రీడాకారులను ఉద్దేశించి మాటాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు.సామర్థ్యాలను మెరుగుపరచుకుంటూ విజయ బావుటాను ఎగురవేయాలన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలంటే మానసిక ప్రశాంతత అవసరమని, అందుకు క్రీడలు దోహద పడతాయన్నారు.

**మొదటిరోజు క్రీడాపోటీల విజేతలు...**

జూనియర్ గర్ల్స్(అండర్ 14)ఖో ఖో, విన్నర్స్ జి హెచ్ ఎస్ సిరిపురం, రన్నర్స్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, ఆత్కూర్ ,సీనియర్ గర్ల్స్(అండర్ 17)ఖో ఖో, విన్నర్స్ జి హెచ్ ఎస్ సిరిపురం, రన్నర్స్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, ఆత్కూర్, జూనియర్ గర్ల్స్ (అండర్ 14)కబడ్డీ, విన్నర్స్ జడ్ పి హెచ్ ఎస్ (హరిజనవాడ) మధిర ,రన్నర్స్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, ఆత్కూర్, సీనియర్ బాయ్స్ (అండర్ 17)వాలీబాల్, విన్నర్స్ జడ్పీహెచ్ఎస్ మర్లపాడు ,రన్నర్స్ టీజీఎం ఆర్ ఎస్, మధిర ఈ కార్యక్రమంలో మండల స్థాయి క్రీడల ఇంచార్జి వై చిన్ని, చెరుపల్లి శ్రీహరి, బొగ్గుల శ్రీనివాస రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు టీవీఎం పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మాదవరపు నాగేశ్వరరావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు, భరత విద్యాసంస్థల చైర్మన్ శీలం వెంకటరెడ్డి, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అంజన బాబు, మక్కెన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శర వేగంగా చప్టా పనులు మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవతో పనులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఇటీవల వరదలకు కొట్టుకపోయిన చెరువు అలుగు చప్టా మరమ్మతులు గురువారం కాంగ్రెస్ డివిజన్ నాయకులు,సోసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.చప్టా దెబ్బతినటంతో మంగాపురంతండా, వల్లభి, రాయగూడెం, చెరువుమాధారం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చోరవ తో అలుగు పనులు ప్రారంభించారు. రహదారి లేక దాదాపు 10 కిలో మీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని పలు గ్రామాల ప్రజలు వాపోయారు.మా గోడు అర్థం చేసుకుని మంత్రి సహాకారంతో పనులు చేయిస్తున్నందుకు రుణపడి ఉంటామని ఈవూరి శ్రీనివాసరెడ్డి అన్నారు. నాలుగు గ్రామాల ప్రజలు సంతోషం ను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెరువు మాదాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధారావత్ రాధాకృష్ణమూర్తి, రాజరాంపేట చైర్మన్ దారావత్ బాలాజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సూర్య పెల్లి రవి సీతారాం నాయక్,చీర్ల భాస్కర్, ఎడవల్లి శ్రీనివాసరావు, చిన్న నాయక్,రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎదుల్ల చెరువు శిఖం సర్వే ప్రారంభం

**- చెరువు శిఖం భూమి హద్దులు ఏర్పాటు**

**- బఫర్ జోన్‌లో ఎవరెవరు ఉన్నారని దానిపై విచారణ**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

తల్లాడ లో బస్టాండు పక్కన ఉన్న ఎదుల్ల చెరువును గురువారం రెవిన్యూ, నీటిపారుదల శాఖ మండల పరిషత్ అధికారులు సర్వే నిర్వహించారు.నక్ష్య ప్రకారం ఉన్న విస్తీర్ణం ఎంత?ప్రస్తుతం ఉన్న విస్తీర్ణం ఎంత? ఎక్కడ చెరువు ఆక్రమణకు గురైంది? బఫర్ జోన్ లో ఎవరెవరు ఉన్నారు ?అనే దానిపై అధికారులు విచారణ చేపట్టారు. ఎదుళ్ళ చెరువు శిఖం భూమి మొత్తం 113 ఎకరాలకు పైగా ఉంది.అయితే ప్రస్తుతం శిఖం చెరువు ఎంత ఉంది,ఏమైనా ఆక్రమణకు గురైందా? అనే దానిపై సర్వే కొనసాగింది.నక్ష్య ప్రకరం హద్దులు గుర్తించిన అధికారులు చెరువులో నీరు విపరీతంగా ఉండటంతో వారం రోజులు తర్వాత సర్వే చేయాలని నిర్ధారించారు. అయితే చెరువు శిఖం సర్వే ఇప్పుడు ప్రకంపనాలు సృష్టిస్తుంది.హైడ్రా తరహాలో తల్లాడ లో కూడా చెరువులు పరిరక్షణ ప్రారంభమైందని చెప్పవచ్చు.ఏది ఏమైనప్ప టికీ 113 ఎకరాలు ఉన్న ఎదుల్ల చెరువు శిఖం భూమి ప్రస్తుతం ఎన్ని ఎకరాలు ఉంది ? ఎక్కడెక్కడ ఆక్రమణ జరిగింది? దానిపై ఇప్పుడు చర్చ ప్రారంభమైంది.వారం రోజుల్లో ఎదుల్ల చెరువు వివరాలు బయటకు రానున్నాయి.ఈ సర్వే కార్యక్రమంలో తాహాసిల్దార్ రవి,ఎంపీడీవో చంద్రమౌళి ,ఐబిడి శ్రీనివాసరావు,ఎఈ శ్రీలేఖ ,ఆర్ఐ భాస్కర్ మరియు సర్వేయర్ తో పాటు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.





## పంటలు ఎండిపోకుండా వెంటనే సాగర్ జలాలను విడుదల చేయాలి

**- రైతు సంఘం నాయకుల అరెస్టులు అక్రమం**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లాలో ఎండలకు పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే జిల్లా మంత్రులు, ఉన్నతాధికారులు స్పందించి సాగర్ జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కల్లూరు మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న రైతులను, రైతు సంఘం నాయకులను జిల్లా పోలీస్ యంత్రాంగం అక్రమంగా అరెస్టు చేసిందని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ తెలిపారు.తెల్లవారుజామున తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్‌ని ఖమ్మంలో తన నివాసం నుండి ఖమ్మం టూ టౌన్ పోలీసులు తీసువెళ్లి ముందస్తుగా అక్రమ అరెస్టు చేశారని, అలాగే కల్లూరు మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావుతో సహా మండలంలో ఉన్న నాయకులను, రైతులను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా రైతుల పట్ల జిల్లా మంత్రులు, పోలీస్ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారని, నీళ్లు విడుదల చేయలని శాంతియుతంగా రైతులు ధర్నా చేయబోతే ప్రజా పాలన అంటూ ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటని, వెంటనే రైతుల పంటలు ఎండిపోకుండా సాగర్ జలాలను విడుదల చేయాలని మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని కోరారు.

## జర్నలిస్ట్ సమ్మయ్య కుటుంబానికి ఐజెయు నేతల పరామర్శ

**-సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన వార్త స్టాఫ్ రిపోర్టర్ అబ్బుగోని సమ్మయ్య కుటుంబ సభ్యులను టి యు డబ్ల్యూ జే (ఐ జే యు )నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ మాట్లాడుతూ, పాత్రికేయుడుగా సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని అన్నారు. మొదటినుంచి ఒకే సంస్థలో పని చేస్తూ ఆ సంస్థ అభిమానాన్ని చూరగోన్నారని ఆయన ప్రశంసించారు. ఖమ్మం నగరం లోని ముస్తఫా నగర్ లోని సమ్మయ్య ఇంట్లో కుటుంబ సభ్యులను కలిసి యూనియన్ తరపున 13,500 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కోశాధికారి జనతా శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ , టి యు డబ్ల్యూ జే ఐజేయు నగర కమిటీ కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, నాయకులు జనార్ధనాచారి ,ఏలూరు వేణుగోపాల్ ,కళ్యాణ్ పాల్గొన్నారు.

## సేవ్ దా సోల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**-బాధితులకు నేరుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సేవ్ ద సోల్ ఫౌండేషన్ బాధ్యులు జీవన్ జ్యోతి**








**సూర్య (మేజర్ న్యూస్):**

వరద చిత్రాలను చూసి చలించిపోయి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయించుకున్న సూర్యాపేటకు చెందిన సేవ్ దా సోల్ ఫౌండేషన్ బాధ్యులు, నయాబజార్ బీసీ హాస్టల్ లో నోట్ బుక్స్ పెన్సిల్ పెన్నులు విద్యార్థులు కి వార్డెన్ సైదులు చేతుల మీదుగా పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుధా, రంజిత్, సతీష్.

## సాగర కాలువ గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలి

**-ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ని కోరిన మంత్రి తుమ్మల**

**-అధికారులు అలసత్వం వీడాలి**

**-ఏ ఒక్క రైతుకు నష్టం లేకుండా చూడాలి**

**-రెండు రోజుల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలి**

**-అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**





**సూర్య ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 19**

సాగర్ ఎడమ కాలువ గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు కోరారు. రాష్ట్రంలో తుఫాను ప్రభావంతో వర దల వల్ల నాగార్జున సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడ్డాయని కాలువమ రమ్మత్తు పనులు త్వరగా పూర్తిచేయాలని ఆయన కోరారు ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా కు సూచించారు. కాలువ మరమ్మత్తులు పనులు నత్తనడకన సాగుతూ ఉండటంతో మంత్రి తుమ్మల అధికార యంత్రాంగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగం కు నష్టం లేకుండా పంటలు ఎండి పోకుండా ఇరిగేషన్ అధికారులు రెండు రోజుల్లో మరమ్మత్తు పనులు పూర్తి చేసి సాగర్ ఆయకట్టు కు నీరు విడుదల చేయాలని సూచించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలగకూడదని సూచించారు. యుద్ద ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి వృధాను అరికట్టేందుకు ఎక్కడా కూడా గండ్లు లేకుండా చూడాలన్నారు. కాలువ కట్టలను పటిష్టం చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికార యంత్రాంగం పరివేక్షించాలని సూచించారు. చివరి ఆయకట్టు రైతులకు నిరందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్యం కనుగొనంగా ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## అన్నదాతను ఆదుకోవాల్సిందే



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బి ఆర్ ఎస్ మండల నాయకులు గంట. కృష్ణ ప్రభుత్వాన్ని డివాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున తక్షణ సాయం అందించాలని ఆయన కోరారు. అలాగే రైతు భరోసా కింద ఎకరాకు రూ.15000 సాయం అందించాలని కోరారు. వరదల వల్ల ఖమ్మం జిల్లాలో రైతులు తీవ్రంగా పంటలు నష్టపోయారు.కాల్వలకు గండ్లు పడడం, చెరువులు అలుగు పోయడంతో పంట భూముల్లో ఇసుక మేటలు వేశాయి. ఎడతెరిపిలేని ముసురు కురవడంతోనూ పత్తి, మిర్చి వంటి తోటల్లో వాన నీరు ఎక్కువ రోజులు నిలిచి ఉండడంతో పంట నష్టం జరిగింది .కాగా జిల్లాలో పంటలు సాగు చేసిన వారిలో 30 శాతానికిపైగా కౌలు రైతులే ఉన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల చొప్పున ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.అయితే కౌలు రైతులకు ఎలాంటి గుర్తింపు కార్డులు లేకపోవడంతో తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కౌలు రైతులు కోరుతున్నారు.

భూ యజమానులకు ముందుగానే కౌలు పైసలు చెల్లించి పంటలు సాగు చేసినట్టు, ఇప్పుడు పరిహారాన్ని కూడా భూ యజమానులకు చెల్లిస్తే ఎలా అని వాపోతున్నారు.గ్రామాల వారీగా వ్యవసాయ శాఖ సిబ్బందితో సర్వే చేయించి, కౌలు రైతుల వివరాలను సేకరించి నష్టపోయిన భూమిలో పంట సాగుచేసిన వారికే పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.రైతులు చాలా నష్టపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏ రైతు కూడా లాభం కోసం వ్యవసాయం చేసే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కేవలం చేసిన అప్పులు తీర్చడం కోసమే వ్యవసాయం చేసే దుస్థితి ఏర్పడిందన్నారు.

# ప్రకృతి ఆశ్రమంలో సంస్మరణ సభ

## – డా॥ విజేందర్‌రావు, రామలక్ష్మణులు, ప్రసాద్‌లకు ఘన నివాళులు

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – డా॥ విజేందర్‌రావు, రామలక్ష్మణులు, ప్రసాద్‌లు వైద్య, విద్య, రాజకీయ, సేవా రంగాలలో విశేష సేవలు అందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రకృతి ఆశ్రమంలో ఆశ్రమ సలహాదారు మొక్కల వెంకటయ్య అధ్యక్షతన డా.విజేందర్ రావు, గుడివాడ రామలక్ష్మణులు, జివిబి ప్రసాద్ రావుల సంస్మరణ సభ నిర్వహించారు. సభకు వచ్చిన వారికి మొక్కలు రాజశేఖర్ మొక్కలను అందజేశారు. తొలుత వారికి మౌనం పాటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డా.విజేందర్ రావు సమాజానికి అందించిన వైద్య, సామాజిక సేవలనుబీ రామలక్ష్మణులు అందించిన కార్మిక, రాజకీయ, సామాజిక సేవలనుబీ జీవిబి ప్రసాద్ అందించిన విద్య, కళా సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బత్తుల కృష్ణయ్య కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు జేబీ శౌరి, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యర్రా కామేష్,



పిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఆశ్రమం నిర్వాహకులు సుగుణరావు, మల్లెల రామనాథం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, సింగరేణి అధికారులు శ్రీకాంత్, రిటైర్డ్ జిఎం ఎస్.వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, సింగరేణి ఎస్టీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆంతోటి నాగేశ్వరరావు, షేక్ నబీసాహెబ్, గౌసుద్దీన్, డాక్టర్ ప్రసన్నకుమార్, ఆనంద్, శివ, మరపాక రమేష్, గుండపు నేనిసతీష్, రాజశేఖర్, తోగరు రాజశేఖర్, సైమన్, తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ కార్మికుల 3వ రాష్ట్ర మహాసభలు

## –జయప్రదం చేయ్యాలని కోరిన రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– ఆటో,మోటారు డ్రైవర్, వర్కర్ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 22, 23వ తేదీల్లో జరిగే ఏఐటియూసి ఆటో రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య కోరారు.ఏఐటియూసి పాపకొల్లు,చంద్రుగుండ ఆటో సెంటర్ లకు చెందిన డ్రైవర్లతో కంచర్ల జమలయ్య మాట్లాడుతూ ఆటో మోటార్ రంగ సమస్యల పరిష్కారం కోరకు 1969వ సంవత్సరంలో మొట్టమొదటిసారి ఆటో రిక్షా డ్రైవర్ యూనియన్ స్థాపించబడిందని,నాటి నుంచి నేటి వరకు అనేక పోరాటాలు నిర్వహిస్తూ సంఘ అభివృద్ధికి పాటుపడ ుదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మరిందన్నారు. వారి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రూ 12 వేలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం తెలంగాణ ఆటో డ్రైవర్లను విస్మరించిందని అందుకే ఓటమి పాలయిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తే ఉద్యమాలు ఉధృతం చేస్తామని జమలయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి



గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు జక్కుల రాములు, కుమారి, హనుమంతరావు, బత్తుల సత్యనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే చాంద్ పాషా, గార్లపాటి శివకృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నిమ్మటూరి లక్ష్మయ్య, కామేష్, పత్తిపాటి మహేష్, మల్లం అశోక్, వలమల్ల సామేలు, జమలయ, బాపట్ల పూర్ణచంద్రరావు, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు వాటా చెల్లింపులో జాప్యంపై టీబీజీకేఎస్ నిరసన

## – జిఎం కార్యాలయం ముందు ధర్నా

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థ 2023 2024 వార్షిక సంవత్సరంలో సాధించిన వెల్లడించడం, కార్మికులకు వాటా చెల్లింపులో జాప్యంపై టీబీజీకేఎస్ నిరసన తెలియజేస్తూ మెమోరాండం అందచేశారు. గురువారం కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్లు గడప రాజయ్య, తుమ్మ శీను ఆధ్వర్యంలో జిఎంఆఫీస్ హెడ్‌ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి జిఎంలకు మెమోరాండం అందించారు. ఈ ధర్నాలో టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసన వీరభద్రంలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ 2023-24 సంవత్సరంలో నిర్ధారిత 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికి ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, కార్మిక సంఘాలు అకుంఠిత దీక్షతో కృషి చేశాయి. సింగరేణి సంస్థ అత్యధిక లాభాలు సాధించడం ఖాయమని ఉన్నతాధికారులు పదేపదే చెబుతూ వచ్చారు. కానీ ఆరు నెలలు గడిచిన ఇప్పటివరకు వాస్తవ లాభాలను వెల్లడించడంలో జరుగుతున్న జాప్యం వలన కార్మికుల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. సింగరేణి కార్మికులు తిరగబడి





పోరుబాట ఎంచుకోకముందే యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేశారు. సంస్థ పరిరక్షణకు, దేశ అభివృద్ధికి కంకణ బద్ధులై బొగ్గు గని కార్మికులు పనిచేసున్నారని, కార్మికుల ఓపికను పరీక్షించకుండా ఈ నెలాఖరులోపు సాధించిన లాభాలు, లాభాల నుండి కార్మికుల వాటాగా 35% చెల్లించే విధంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం స్పందించి తగు నిర్ణయం తీసుకోని యెడల పారిశ్రామిక ప్రశాంతత దెబ్బతినే అవకాశాలు మెండుగా ఉన్నాయి. వాస్తవ పరిస్థితులను, కార్మికుల మనోగతాన్ని అర్థం చేసుకొని తక్షణమే మీరు దృష్టి సారించి లాభాలను వెల్లడించాలని, లాభాల వాటా 35% చెల్లింపు తేదీని కూడా ప్రకటించి కార్మికులకు వెంటనే అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్లు వసి కర్ల కిరణ్ కుమార్, కాగితపు విజయ్ కుమార్ రాసూరి శంకర్ బూర్గుల రవికుమార్, కంచర్ల శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీలు అశోక్, డి.శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీలు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఆర్.గణేష్, రుపతి, సూరజ్, సూర్యనారాయణ, అరుణ్, ఇస్మాయిల్, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు రాజేశ్వరరావు మృతికి లగడపాటి సంతాపం



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారులు, పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు అన్నవరపు రాజేశ్వరరావు ఖమ్మంలోని వారి నివాసంలో బుధవారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లయన్ లగడపాటి రమేష్ చంద్‌లు వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ సందర్భంగా లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ తొలి మలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడని తన జీవితమంతా తెలంగాణ వాదిగా తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాడన్నారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన మాజీ హెూం మంత్రి పి.ఇంద్రారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి ఆలె నరేంద్ర, ప్రొఫెసర్ జయశంకర్‌లను కొత్తగూడెంకు అనేకసార్లు తీసుకువచ్చి ఉద్యమ బలోపేతానికి విశేషంగా కృషి చేశారన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన ఘనత కూడా వారికి దక్కుతుందన్నారు. సుజాతనగర్ గ్రామంలో జన్మించిన అన్నవరపు రాజేశ్వరరావు జిల్లా వ్యాప్తంగా అందరికీ సురపరిచితుడని ఈ సందర్భంగా వారి ఉద్యమ సేవలను కొనియాడారు.

# ఓటర్ల ముసాయిదా జాబితాలో సవరణలు గుర్తించి తెలపాలి

## –రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ సమావేశం



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం అన్ని గ్రామపంచాయతీ లో రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రచురితం చేయడం జరిగినది. ఈ అంశమై మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో చలపతిరావు ఆధ్వర్యంలో అన్ని నమోదిత రాజకీయ పార్టీలతో గురువారం సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా, ప్రచురితమైన ఓటర్ల జాబితాలలో అభ్యంతరాల గురించి చర్చించడం జరిగినది. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల ఈనెల 21 తేదీన అభ్యంతరాలు స్వీకరించబడునని తెలియజేసారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ శ్రీనివాసరావు, అన్ని నమోదిత రాజకీయ పార్టీల వారు, పాల్గొన్నారు.

# కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ ను కలసిన రాష్ట్ర మంత్రి తుమ్మల



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) – ఇటీవల పామాయిల్ ముడి దిగుమతుల పన్నును 5.5 నుండి 27.5 కు పెంచి తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతుల సమస్యను పరిష్కరించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గురువారం కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతులకు కొంత ఊరట్ల లభించిందని కేంద్ర మంత్రికి తుమ్మల తెలిపారు. ఈ క్రమంలోనే ఖమ్మం ఉమ్మడి జిల్లాలో అధికంగా ఉన్న పామాయిల్ పంట కు నిలకడ ధరను కూడ కేంద్రం కల్పించుకొని పెంచే దిశలో కృషి చేయాలని కేంద్ర మంత్రి ని కోరారు.

# స్వచ్ఛత హీ సేవ ద్వారా బాపు కలలను నిజం చేద్దాం

**- 35వార్డ్ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి**





**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) -**
స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం ద్వారే మహాత్మగాంధీ కలలను నిజం చేద్దామని స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పిలుపునిచ్చారు. గురువారం 35 వార్డులో ప్రభుత్వ కూలీలైన్ హైస్కూల్లో బండారి ముఖ్యఅతిధిగా పాల్గొని స్వచ్ఛత హీ సేవా చెప్పే ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతను కాపాడుకోవడం మహాత్మగాంధీ వారసత్వాన్ని గౌరవించడం స్వస్థతను, ఒక జీవన విధానంగా మార్చుకోవడం ప్రతిజ్ఞ చేయాలనేదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి 15 పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ దివాసను చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూలి లైన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు లాల్ సింగ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ చారి, మౌలాలి,అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ మునిగ సుజాత, 35వ వార్డు ఆర్పి వరాల రాజ్యలక్ష్మి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో చేరికలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) -**
మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు చిట్టి రామవరంలో బానోత్ శ్రీనివాస్ నాయక్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరికలు జరిగాయి.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికీ జిల్లా అధ్యక్షుడు కె.వి.రంగా కిరణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి యువకులు ఆకర్షితులై పార్టీలో చేరడం శుభపరిణామని పార్టీలోకి వచ్చిన యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అన్నదాన కార్యక్రమంలో ఏరియా అధికారులు, యూనియన్ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) -** సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ నాలేరియాలో కొలువైన సిద్ధి విఘ్నేశ్వర మండపం నందు వినాయక నిమజ్జనం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజు, ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జీ.కే.ఓ.సి, పి.ఓ, శ్రీరామ్ రమేష్, సివిల్ డీజిఎం, రామకృష్ణ, జి.ఎం.పర్సనల్ శివకేశవరావు, ఎస్ఎస్ఓ వి.శ్రీనివాసరావు, డివై.పి.ఎం, మజ్జి మురళి, శ్రవణ్‌కుమార్, ఉపేందర్‌బాబు, అనిల్ ఏఐటీయూసీ నాయకులు వీరస్వామి, సూర్య ప్రభ, నకరికంటి శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శిలు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, డి.శంకర్‌బాబు, బ్రాంచ్ నాయకులు సకినాల సమ్మయ్య, ఏం.కొమరయ్య, పోశం శ్రీనివాస్, రాంబాబు, అశోక్, వై రవి, రవీందర్, నరేష్, రమేష్, శ్రీకాంత్‌శర్మ, నాగమోహన్, బస్తీ వాసులు ఆర్గనైజర్స్. మైస రాజేష్, ఎర్రవేణి అశోక్, మోతుక రాజేష్, శ్రీనివాస్, వాసు, లక్ష్మణ్, జునేద్, రిషి, దినేష్, మణికంఠ, శశాంక్, సిద్ధార్థ, వికాస్, రంజిత్, సుబ్బు, ధనుష్, తాటి చెందు, సాగర్, నారాయణ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలువురు తహసిల్దార్ల బదిలీ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలువురు తహసిల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. టేకులపల్లి తహసిల్దార్ ఎన్. నాగభవాని అశ్వాపురం మండలానికి, సీహెచ్. నరేష్ దమ్మపేట నుంచి పినపాక మండలానికి, ఎండి ముజాహిద్ బూర్గంపాడు నుంచి టేకులపల్లి మండలానికి, తోట శ్రీనివాసరావు పినపాక నుంచి గుండాలకు, పనెం క్రిష్ణ చుంచుపల్లి నుంచి దమ్మపేట మండలానికి, మేకల ఎమ్మానేయిల్ గుండాల నుంచి బూర్గంపాడు మండలానికి, బి. స్వర్ణ అశ్వాపురం నుంచి చుంచుపల్లి మండలానికి బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు జారీ చేసిన నాటి నుంచే అమలులోకి వస్తాయని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**- పదవ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) -** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని పదో వార్డు కౌన్సిలర్ పద్మ అ న్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి లోని పదో వార్డులో జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా అంగ న్వాడి సెంటర్ పరిసర ప్రాంతాల్లో రోడ్డు కు ఇరువైపులా పండ్లు, వివిధ మొక్కల ను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి గాలి లేనిదే బ్రతుకు లేదని, కాలుష్య నివారణ చేస్తూ, స్వచ్ఛమైన గాలి కావాలంటే మొక్కలను నాటాలని, తద్వారా పర్యావరణం పరిరక్షించ బడుతుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్య కమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి మొక్కల యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరోజ, ఆర్పీలు బానోతు జానకి, మేడిపల్లి కవిత, శానిటేషన్ సిబ్బంది శాంత, స్వరూప, సందీప్, బాబా, సమైక్య గ్రూప్ సభ్యులు కన్న, పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లపై కేసు నమోదు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
మండలపరిధిలోని బేతంపూడి, సులానగర్ రేషన్ దుకాణాల వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం విషయంలో గురువారం బేతంపూడి రేషన్ డీలర్పై నమోసైట్లు ఎస్ఐ పీ సురేష్ తెలిపారు. టేకులపల్లి ఎస్ఐ పీ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం. టేకులపల్లి మండలంలోని బేతంపూడి, సులానగర్ రేషన్ దుకాణాల వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన ప్రజా పంపిణీ వ్యవస్థకి సంబంధించిన 36 క్వింటాల రేషన్ బియ్యం బుధవారం రాత్రి పట్టుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యంను నిల్వ విషయంలో బేతంపూడికి చెందిన రేషన్ డీలర్ పై సివిల్ సప్లై అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ధారావత్ రవి ఆచూకీ కొరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**-తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసిన ధారావత్ పద్మ**



కనిపించకుండా పోయిన వ్యక్తి ధారావత్ రవి

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -**
మండలపరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన దారావత్ పద్మ తన భర్త దారావత్ రవి కనిపించడం లేదని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఆమె ఫిర్యాదు మేరకు జూలూరుపాడు ఎస్సై బానోతు రాణా ప్రతాప్ వివరాలు తెలిపారు. ధారావత్ రవి అనే వ్యక్తి ఈనెల 18 న ఉదయం సుమారు 7 గంటల సమయంలో బయటికి వెళ్లి టిఫిన్ చేసి వస్తానని భార్య పద్మ కు చెప్పి బయటికి వెళ్ళినాడని, రాత్రి కావస్తున్నా ఇంటికి తిరిగి రాలేదని, పద్మ తన కుటుంబ సభ్యులంతా భర్త రవి ఆచూకీ కొరకు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని తెలిపారు. పద్మ తన భర్త రవి ఆచూకీ గుర్తించాలని ఫిర్యాదు చేయగా ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేసామని ఎస్సై రాణా ప్రతాప్ తెలిపారు.

# రాయిగూడెంలో గణేశుని నిమజ్జనం సందర్భంగా

**-భక్తుల సమక్షంలో లక్కీ డ్రాలో లడ్డుని గెలుచుకున్న**

**-కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మామిడి సుభద్ర**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలి పరిధిలోని వివిధ గ్రామాల్లో గణేశు ని నిమగ్న కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని రాయి గూడెం గ్రామంలో గణేశుని నిమజ్జనం సందర్భంగా లక్కీ డ్రా లో లడ్డూను గెలుచుకున్న మండల మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మామిడి సుభద్ర.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గణేష్ ని నిమగ్నం సందర్భంగా లడ్డు లక్కీ డ్రా లో లడ్డు గెలుచుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.వినాయకుని దయా కాపుదల అందరికీ కలుగజేయాలని కోరుకున్నారు.లడ్డు యాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు,దేగల రోశయ్య, నంబూరు నరేష్,మేకల వెంకట్ నారాయణ,బోయిన చంద్రావు,లింగం నాగరాజు, మేకల రాజు,మేకల సాయి, లింగం వేణు,బోయిన నాగరాణి,బోయిన విజయలక్ష్మి,తేనె రోజా మని తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

## ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈనెల 22న గాన మాధురి



ఖమ్మం : సూర్య మేజర్ న్యూస్

ఈనెల 22న గాంధీచౌక్ వర్తక సంఘ భవనం లో ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సినీ మధుర గీతాలు గాన మాధురి ఉంటుందని ఈ కార్యక్రమం సాయంత్రం 6:00 గంటల నుండి కొనసాగుతుందని అధ్యక్షులు ఎస్.కె. అంజాద్ పాషా తెలిపారు . ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ , సుధా డైరెక్టర్ ముక్తర్ షేక్ పాల్గొంటారని అన్నారు . సీనియర్ గాయకులు ఎస్.కె.అంజాద్ పాషా , కె.జనార్దన్ రావు , యం.డి. జాఫర్ , ఎస్. ప్రకాష్ , ఆకుల గణపతిరాజు మరియు గాయనీమణులు సీనియర్ గాయకురాలు 32 గం?ల రికార్డ్ గ్రహీత శ్రీమతి మాలతీ నాయుడు , శ్రీమతి క్రిష్ణ శబరి , శ్రీమతి స్వప్న తదితరులు పాల్గొని మధుర గీతాలను ఆలపిస్తారని పేర్కొన్నారు . దీనిలో భాగంగా ఖమ్మం ఘంటసాల సింగర్ దేవిప్రియ కు ప్రత్యేక సన్మానం ఉంటుందని ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతులుగా రవీందర్ , మొగిలి , రాంబాబు లు వ్యవహరిస్తారని అన్నారు . కావున కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .

## పేద విద్యార్థులను ఉద్యోగులుగా మారుస్తున్న దుబ్బాక మండల యువకుడు

సూర్య మేజర్ న్యూస్



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్పూర్ గ్రామానికి చెందిన అరిగే లోకేష్ ముదిరాజ్ డిఫెన్స్ ప్రిపేర్ అయ్యే పేద విద్యార్థులకు డిఫెన్స్ జాబ్స్ కు కావలసిన పూర్తి గైడెన్స్ ఇస్తూ ప్రతి వారంలో ఒకరోజు జాబ్ వచ్చిన సైనికులతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తున్నాడు జూమ్ మీటింగ్ లో ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు సైనికులతో కూడా మోటివేషన్ అందిస్తున్నాడు మరియు పేద విద్యార్థులకు బుక్స్ షూస్ కూడా అందజేస్తున్నాడు ఇతను వాట్సాప్ గ్రూప్ ద్వారా పేద విద్యార్థులను సైనికులుగా తీర్చిదిద్దుతున్నాడు ఇతని వాట్సఅప్ గ్రూప్లో 2300 మంది శిక్షణ తీసుకుంటున్నారు ప్రస్తుతం వీరి వాట్సఅప్ గ్రూప్ నుంచి 80 మంది ఉద్యోగాలు పొందారు అక్టోబర్ చివరిలోపు వీరందరూ ట్రైనింగ్ పూర్తి చేసుకొని వస్తున్నారు ఈ గ్రూపు నుంచి జాబ్ వచ్చిన అభ్యర్థులు కూడా ఈ గ్రూపులో ఉన్న అభ్యర్థులకు బుక్స్ షూస్ అందిస్తాం అంటున్నారు ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంట్ విడుదల చేసిన నోటిఫికేషన్కు వీరి గ్రూప్ నుంచి అప్లికేషన్ చేసిన అభ్యర్థులకు త్వరలోనే బుక్స్ అందించనున్నారు ఇంకా ఎవరైనా డిఫెన్స్ జాబ్స్కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఉంటే వారికి కూడా తమ నుండి గైడెన్స్ ఇస్తామని అన్నారు ప్రిపేర్ అయ్యేవారు ఉంటే ఈ నెంబర్ 9542874994 ని సంప్రదించాలని తెలియజేశారు

## గ్రామీణ భాగస్వామ్య విశ్లేషాత్మకసదస్సు



వైరా.సూర్యమేజర్ న్యూస్::

ఖమ్మం జిల్లా వల్లాపురం గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల, ఆశ్వారావుపేట విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో వివిధ రైతులు పండించు పంటల నమూనా మరియు పండించే విధానంలో మెలుకువలు, నేలల రకాలు, ఏ నేలలలో ఏ పంటలు పండించాలి, పండించేటప్పుడు ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా అధిగమించాలో కళాశాల విద్యార్థులు విశ్లేషణాత్మకంగా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవికే విస్తరణ శాస్త్ర-వేత్త. ఫణి శ్రీ,కళాశాల పి ఆర్ డాక్టర్. కే. శిరీష మాడమ్ మరియు విద్యార్థినిలు జే.యమున, ఆర్.ప్రణతి,ఆర్.కళ్యాణి,మాన్య,సాయిప్రియ మరియు రైతులు రాణాప్రతాప్,సత్యనారాయణ.యన్.శ్రీనివాస్ వి. వలరాజు. మరియు వి. బాబురావు, మహిళా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యుద్ధప్రాతిపదికన పాలేరు కాలువ గండి పూడ్చివేత

**- మంత్రి పొంగులేటి చొరవతో తాత్కాలిక మరమ్మత్తులు పూర్తి**

**- 2.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు,- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

**- క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి**







పాలేరు :-సూర్య మేజర్ న్యూస్

పదిహేను రోజుల్లోపే పాలేరు ఎడమ కాలువ మరమ్మత్తులను తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. ఈ నెల 1వ తేదీన కురిసిన భారీ వర్షాలకు పాలేరు ఎడమ కాలువ గండి పడింది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి వెంటనే ఇంజనీరింగ్ అధికా రులను అప్రమత్తం చేసి తాత్కాలిక మరమ్మత్తులకు ఆదేశించటమే కాకుండా ఎప్పటికప్పుడు పనులను స్వయంగా పర్యవేక్షించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయించి నాగార్జున ప్రాజెక్టు పరిధిలోని 2.50 లక్షల ఎకరాల ఆయకట్టు పంటలకు నీరు అందేలా మంత్రి చర్యలు చేపట్టారు. రెండు వారాల్లోపే గండి పూడ్చివేసి పంటలకు సాగునీటిని విడుదల చేయటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

# చుండ్రుపట్లలో ఎండిపోతున్న వరి పైరు

**- చెన్నూరులో సాగునీటి ఎద్దటితోఎండిపోయిన పైరును చూపిస్తున్న రైతు**

**- సాగు నీటి ఎద్దడితో నెర్రలు ఇచ్చిన వరి పైరు**

**- కాటంనేని రామారావు రైతు చంద్రుపట్ల**

**- ఎం లక్ష్మీనారాయణ ఇ ఇ జల వనరుల శాఖ కల్లూరు**

**- రైతులకు శాపంగా మారిన గండ్లు**

**- సాగునీటి ఎద్దులతో ఫోటో దశలు వారి పేరు అగ్గిపాలు**

**- ఈ ఆడది కూడా తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు**

**- వేల ఎకరాల ఒరిస్సాగుకు గడ్డు కాలం**

**- సాగునీటి ఎద్దటితో నెర్రలు బారిన వరి పైరు**

**- అగ్గిపాలు ఈ ఏడాది కూడా తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు**

**- వేల ఎకరాల వరి సాగుకు గడ్డు కాలం.**







**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 19 :**

సాగర్ ప్రధాన కాలువపై వరదలతో పడిన జిల్లా జలవనరుల శాఖ అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేత చర్యలు చేపట్టారని, జల వనరుల శాఖ కల్లూరు ఇ ఇ యం లక్ష్మీనారాయణ తెలిపారు. ఇప్పటికే అధికార యంత్రాంగం గండ్లు పూడ్చి వేతలో పూర్తిస్థాయిలో నిమగ్నమైన మనీ అన్నారు. సాగునీటి ఎద్దటితో ఈ ప్రాంతంలో పొట్ట దశలో ఉన్న వరి పైరు ఎండి పోతున్న విషయమై తమపై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేమన్నారు. రైతులు కూడా సాగునీరు అందించాలని, ఒత్తిడి తెస్తున్నట్లు వారు తెలిపారు. ప్రధాన కాలువపై భారీగా పడిన గండ్లు కావటంతో వాటి పూడ్చివేతలో సమయం పట్టిందన్నారు. తక్షణమే సగం నీరు రైతులకు అందిస్తే చేతికి వచ్చే అవకాశం ఉందని వారు వాపోయారు. ఈ ఏడాది సాగర్లో నీళ్లు ఉన్న గండ్లు ప్రభావం రైతులకు శాపంగా మారింది. ఇప్పటికైనా గండ్లు పూడ్చివేతను వేగాంతంగా పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలని వారు కోరారు. రూ, ఎకరానికి 25 వేల నుండి 30 వేల వరకు పూర్తిస్థాయిలో పెట్టుబడులు పెట్యా మని, ఇక పంట దిగుబడి రావా ల్సిన సమయంలో రైతులకు సాగునీటి పరిస్థితితో గడ్డుకాలం దాపురించిందని చెప్పక తప్పదు. సాగునీరు లేక పొట్ట దశకు వచ్చిన వరి పైరు అగ్గిపాలు కానుం డడంతో, ఆందోళనలో పడ్డామని, జిల్లా అధికార యంత్రాంగం కాల్వ పై గండ్లు పూడ్చి వేతలో అధికారులు రైతన్నలకు మేలు జరిగే అవకాశం ఉందని వారు తెలిపారు.

# వరద బాధితులక సహాయార్ధం చెక్కు అందజేత

సూర్య ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్19

వరద బాధితుల సహాయర్థం వివిధ వర్గాల వ్యక్తుల నుంచి సేకరించిన రూ. 2లక్షల 25వేల మొత్తాన్ని, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్, తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో (ఐడీవోసీ) అందజేశారు.



# పాము కాటు గురైన యువ రైతు, ఆటోడ్రైవర్

## – పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలంలో వేరువేరు ప్రదేశాల్లో ఇద్దరు వ్యక్తులు పాము కాటు గురయ్యారు. పెనుబల్లి మండలం సూరయ్య బంజర్ గ్రామానికి చెందిన యువ రైతు వడ్డిగ వెంకటకృష్ణ గురువారం సాయంత్రం తన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. నీరు పెట్టే సమయంలో పొలం గట్టుమీద పాము కాటు వేయడంతో కుటుంబ సభ్యులు పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెనుబల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వేములపల్లి రామారావు తన ఇంటి ముందు కాలువ తీస్తుండగా పాము కాటుకు గురౌవడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పెనుబల్లి ఆసుపత్రికి తరలించారు. బయ్యన్నగూడెం గ్రామ శివారులోని చెక్క కోత మిషన్ వద్ద పాత కారాయి గూడెం గ్రామానికి చెందిన సురే శ్రీను చెక్కలను ట్రాక్టర్లోకి లోడ్ చేస్తున్నప్పుడు ఏదో కుట్టినట్టు అనిపించి పాము కరిచిందన్న అనుమానంతో కుటుంబ సభ్యులు పెనుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉత్సాహంగా ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్**

మండల స్థాయి ఎస్ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. గురువారం స్థానిక గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో క్రీడా పోటీలను ఎంఈఓ దుగ్గిరాల జయరాజు, ఎంపీడీవో ఎస్ రమేష్, ఎం పి ఓ జి వి ఎస్ నారాయణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్ రెడ్డి, పీహెచ్సీ వైద్యులు మౌనిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కూరాకుల సైదయ్య, బి ఆర్ పురం, జన్నారం, నాచారం హెచ్ఎంలు శ్రీనివాస్, మన్మోహన్ రెడ్డి, రామకృష్ణలు ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే పోటీల్లో మొదటి రోజు అండర్ 14, అండర్ 17 బాలికల కబడ్డీ, వాలీ బాల్, ఖో ఖో, రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్ పోటీలను నిర్వహించారు. క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జోనల్ స్థాయికి ఎంపిక చేశారు. ఎన్ శ్రీనివాస్, పోదేం వీరేందర్,,భూక్యరమేష్, వాంకుడోత్ రమేష్ , అజ్మీర కృష్ణ, నరసయ్య, శారద లు పీఈటీలుగా వ్యవహరించారు.

# రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాల పరిష్కారానికై ఢిల్లీలో కేంద్ర మంత్రులతో సమావేశయిన రాష్ట మంత్రి తుమ్మల సూర్య ప్రతినిధి

**సెప్టెంబర్ 19 ఖమ్మం**

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గురువారం ఢిల్లీ లో పలువురు కేంద్రమంత్రులతో సమావేశం అయ్యారు.మొదటగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తో తన కార్యాలయంలో సమావేశమై భద్రాద్రి – కొత్తగూడెం జిల్లాలో నూతన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్, కొత్తగూడెం లో ఎయిర్పోర్టుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో ఆయన సమావేశం అయ్యారు. తెలంగాణలో నూతన కోకోనట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా కోరారు. ఆయిల్ ఫామ్ మీద 28% దిగుమతి సుంకం విధించి, దేశీయంగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆయిల్ పామ్ మీద ఇంపోర్ట్ డ్యూటీ విధిస్తేనే ఆ పంట సాగు చేసే రైతులకు ప్రయోజనం ఉంటుందని చెప్పారు.దిగుమతులను తగ్గించి దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహిస్తే పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యం తగ్గించవచ్చని అన్నారు.ఆ కోవలోనే ఆయిల్ పామ్ కు కు కేంద్రం కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు.అలాగే ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేటలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేయాలని కూడా ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రికి తుమ్మల నాగేశ్వరరావు విన్నవించారు.అంతే కాకుండా ఇటీవలి ఖమ్మం జిల్లా వరదల గురించి శివరాజ్ సింగ్ చౌహాన్ తో చర్చించారు,జరిగి నష్టాన్ని కేంద్రమంత్రి కళ్ళారా చూసిన నేపథ్యంలో తగిన మొత్తంలో కేంద్రం నుంచి సహాయం అందజేయాలని కోరారు.అందుకు కేంద్రమంత్రి స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నష్టంపై నివేదిక రాగానే త్వరగా సహాయం అందిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఆయన కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ను కలిసి, తెలంగాణ లో ఎక్కువగా పండే పంటలకు రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చెయ్యాలని కోరారు.అదే విధంగా ఆయన తన ఢిల్లీ పర్యటనలో భాగంగా భారత



మండపంలో జరుగుతున్న ప్రపంచ ఆహార సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో భాగంగా లులు గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ,మోనిన్ ఇండియా ఎండీ జెర్మైన్ అరౌద్,బిఎల్ అగ్రో ఎండీ నవనీత్ రవికర్ లతో పాటు పలు ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యి తెలంగాణ రాష్ట్రంలో లభ్యమయ్యే అవకాశాలను వివరించి, ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడానికి రాష్ట్రానికి రావాలని వారికి ఆహ్వానించారు.అదే విధంగా సదస్సులో భాగంగా భారత్ మండపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ను సందర్శించి రాష్ట్రానికి చెందిన పలు స్టాల్ లను పరిశీలించారు.చివరగా ఆయన న్యూఢిల్లీలోని లీలా ప్యాలస్ హోటల్లో డెలాయిట్ ఇండియా నిర్వహించిన గ్రోత్ విత్ ఇంపాక్ట్ – గవర్నమెంట్ సమ్మిట్ లో పాల్గొని లీడర్స్ టాక్ సెషన్లో భాగంగా "వికసిత్ తెలంగాణ" అంశంపై ప్రసంగించారు.

# ఆదర్శ కమ్యునిస్టు బక్కిరెడ్డి.....

## –సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు భాగం హేమంతరావు




**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**

బ్రతికినంతకాలం ఎత్తిన ఎర్రజెండాచేతపట్టిన అవులూరి బక్కిరెడ్డి ఆదర్శ కమ్యునిస్టు గా బ్రతికాడని సీపీఐ జాతీయ సమితి సభ్యులుభాగం హేమంతరావు అన్నారు. కోమట్లగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు అవులూరి బక్కిరెడ్డి సంస్మరణ సభ గురువారం శాఖ కార్యాదర్శి వేముల జానకిరామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ కోమట్లగూడెం అభివృద్ధిలో బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజానమన్యలేఎజెండాగా పనిచేసేవాడన్నారు. పార్టీ కార్యకర్తలు వరైనా ఇబ్బందుల్లో ఉంటే వారిని వెంటబెట్టుకుని నాయకుల వద్దకు తీసుకువచ్చి వారి సమస్యలు పరిష్కరించేవాడన్నారు. బ్రతికినంతకాలం ఎర్రజెండాని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిడన్నారు. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు. పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా, మండల కార్యవర్గ నభ్యులుగా పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. బక్కిరెడ్డి కుటుంబానికి పార్టీ ఎల్ల ప్పుడూ అండగా ఉంటుంద ́న్నారు. అంతకు ముందు బక్కిరెడ్డి స్మారక నూపాన్ని జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్తో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్రనమితినభ్యులు జుమ్ముల జితేందర్ రెడ్డి,కొండపర్తి గోవిందరావు, తోటరామాంజనేయులు, ఏరీరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు జిల్లానమితి నభ్యులు పగిడిపల్లి ఏను, కూచిపుడి రవి, మండల సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు, జబ్బారి మహేష్, నాయకులు వేముల జానకిరామయ్య, అవులూరి రామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అంబటి వెంకటేశ్వర్లు, మడుపల్లి భాన్కర్, కన్నెబోయిన గోపి, కూరపాటి కిషోర్,బండెల నాగార్జున, లక్కిరెడ్డి బాబుల్ రెడ్డి, సీపీఐ మండల నాయకులు పండి నాగేశ్వరరావు, పండి పుల్లయ్య చాట్ల మురార్జీ, రామిరెడ్డి షేక్ ఫుల్లా సాహెబ్, షేక్ సైదులు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, పది మల వెంకటనర్సయ్య బారాన నాయకులు చాట్ల నురేష్,చాట్ల భగవాన్ ప్రజానాట్యమండలి సభ్యులు కన్నెబోయిన అంజయ్య పాల్గొన్నారు..

సూర్య
www.suryaa.com
శుక్రవారం 20, సెప్టెంబర్ 2024

# కొమరారం ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత



**ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రైవేట్ వైద్యశాలను ఆశ్రయిస్తున్న ప్రజలు**

**ఎమ్మెల్యే కలగజేసుకొని ఆస్పత్రిలో మందులను ఏర్పాటు చేయాలి**

**బి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి నరేశ్**

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండల పరిధిలోని కొమరారం ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత ఏర్పడటంతో ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని గిరిజన ప్రజలు ఏదైనా జబ్బుచేసి ఆస్పత్రికి వస్తే సరిపడా మందులు ఇవ్వడంలేదని ఆరోపిస్తున్నారు. కోమరారం చుట్టుపక్కల అనేక గ్రామాల ప్రజలు ఈ ఆస్పత్రి పైనే ఆధారపడి ఉన్నారు. అసలే ఇది జబ్బులకు సంబంధించిన సీజన్ కాబట్టి చిన్న పిల్లలతో సహా పెద్దలు అనేక మంది రోగాల బారిన పడి ఆసుపత్రికి వస్తే కనీసం పేరాసిటమాల్ టాబ్లెట్ గాని సిరప్ కూడా ఇచ్చే పరిస్థితుల్లో లేరని ప్రజల ఆరోపిస్తున్నారు.

### ఎమ్మెల్యే కనకయ్య శ్రద్ధ తీసుకోవాలి

కొమరారం ఆసుపత్రిలో ప్రజలకు కావలసిన మందులను ఏర్పాటు చేయాలని ఈ విషయమై ఎమ్మెల్యే కోరం కనకయ్య శ్రద్ధ తీసుకొని రోగులకు మందులను ఏర్పాటు చేయాలని బి.ఎస్.పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి నరేష్ డిమాండ్ చేశారు. గ్రామాల్లో పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నప్పటికీ ఎమ్మెల్యే ఒకసారి అయినా వచ్చి విచారించడం లేదని ప్రజాపాలన ఉత్సవాలు జరిపే రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం పట్టించుకోకపోవడం దురదృష్టకమని ఆయన అన్నారు. కొమరారం ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రజలకు కావలసిన అన్ని మందులను సప్లై చేయాలని, హాస్పిటల్ లో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఒకవేళ పరిస్థితి ఇదే విధంగా ఉంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గుండాల ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయో రోగుల్ని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రికి సిబ్బంది కొరత ఉన్నందున వెంటనే భర్తీ చేస్తానని హామీ ఇచ్చారు. ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామంలో జరుగుతున్న ఎన్ సి డి స్క్రీనింగ్ టెస్టులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వైద్య సేవలు మెరుగ్గా అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ మనీష్ రెడ్డి, డాక్టర్ మురళీకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పెసర కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం – భద్రాద్రి జిల్లాల రైతులు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ద్వారా ఏర్పాటు చేసిన పెసర కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం ఏఎంసి లోని డిసిఎంఎస్ పెసర కొనుగోలు కేంద్రాన్ని కొత్వాల గురువారం సందర్శించారు. పెసర రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం, పెసర లో వున్న వేరే పంట గింజలు, అపక్వంతో వున్నా గింజలు, రంగుపోయిన పెసర ల గురించి రైతుల ద్వారా తెలుసుకున్నారు. పెసర కొనుగోలు ను వేగవంతం చేయాలనీ సిబ్బందికి సూచించారు. రైతులకు తగు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ డిసిఎంఎస్ ద్వారా జిల్లాలో ఖమ్మం, వైరా ఏఎంసి లలో పెసర కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. పెసలు ఒక క్వింటాకు రూ 8,682 లు



ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు చేస్తున్నదని కొత్వాల తెలిపారు. రైతులు డిసిఎంఎస్ పెసర కొనుగోలు కేంద్రాలలలో పెసలు విక్రయించి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కే సందీప్, డైరెక్టర్లు కుంచేపు వెంకటేశ్వర్లు, తోళ్ల కోటయ్య, మారుతీ యట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మి తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సంధర్భంగా రోగులకు అందుతున్న ఆరోగ్య సేవలను గురించి రోగులను అడిగి



తెలుసుకుని, సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఉత్తమ సేవలందిస్తున్న వైద్యురాలు సంఘమిత్ర ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వైద్యం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పరిశుభ్రత అలాగే డెలివరి చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాల గురించి సిబ్బందికి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బాలాజీ, డాక్టర్ సాయి కళ్యాణ్ సిబ్బంది టి. రమాదేవి,బి. మురళీ మోహన్, స్టాఫ్ నర్స్ సంజీతా రాని , ఎల్.టి పార్వతి, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీధర్ బాబు , నరేష్ డి.ఈ.ఓ నాగేశ్వరావు, యాకుబి, మాలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్లు












**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాల లో స్వచ్ఛత హి రెండవ రోజు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి హాజరై స్కూల్ చిన్నారులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు.

### 18 వ వార్డులో ప్రారంభించిన కౌన్సిలర్ సత్యనారాయణ చారి

18 వ వార్డు ప్రగతి నగర్ ప్రభుత్వ పాఠశాల లో స్వచ్ఛత హి రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ పోలోజు సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. స్కూల్ చిన్నారులచే ప్రతిజ్ఞ చేయించి, స్కూల్ ఆవరణంలో విద్యార్థుల చేత మొక్కలను నాటారు. పాఠశాలల్లో నాటిన మొక్కలకు స్కూల్ విద్యార్థుల తల్లి నామకరణం చేయించారు.

### 23వ వార్డులో ప్రారంభించిన కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి

23వ వార్డు కూలీ లైన్లో స్వచ్ఛత హి రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి మొక్కలు నాటడం జరిగింది. వార్డు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

### మొక్కను నాటిన స్కూల్ విద్యార్థి సాత్విక్

స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద సింగరేణి స్కూల్ ఆవరణలో విద్యార్థి సాత్విక్ మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణలో తన వంతు పాత్ర పోషిస్తున్నాడు. స్కూల్లోనే కాకుండా తన ఇంటి వద్ద కూడా మొక్కలను పెంచుతూ దాని పర్యవేక్షణ చూసుకుంటున్నాడు.

# వలస ఆదివాసీ పిల్లలకు నోట్ పుస్తకాల పంపిణీ



**కరకగూడెం సూర్య ( మేజర్ న్యూస్) –** మండలపరిధిలో పద్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో చతీస్ ఘడ్ నుండి వలస వచ్చిన ఆదివాసీలు నీలాద్రిపేట లోస్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. తమ పిల్లలు చదువు కోవడానికి సరైన సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. వారి పరిస్థితిని గమనించిన మండల పరిషత్ పాఠశాల నీలాద్రి పేట ప్రాధనోపాధ్యాయుడు పోలేబోయిన మోహన్ రావు ఇండీ జీనియస్ డవలప్ మెంట్ ఆర్గనైజేషన్ వారిని సహాయం కోరగా వెంటనే సంస్థ సభ్యులు గురువారం పాఠశాలలోని 27 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి 4 నోట్ పుస్తకాలు 1 పెన్సిల్ చొప్పున పంపిణీ చేసారు. వారికి పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో (ఎన్ జి వో) ఆర్గనైజషన్ ఇంచార్జ్ కుంజా రాము, ప్రాధనోపాద్యాయుడు పోలేబోయిన మోహన్ రావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల్లో 35 శాతం కార్మికులకు వాటా ఇవ్వాలి

## ఇల్లందు జిఎం ఆఫీస్ ఎదుట బిఆర్ఎస్, టీబీజీకేఎస్ శ్రేణుల ఆందోళన



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు 2024–25 లోవచ్చిన లాభాల లో 35 శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇల్లందు ఏరియా సింగరేణి కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్ , సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రంగనాథ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు 16% ఉన్న లాభాల వాటాను టిఆర్ఎస్ ప్రభుత్వం 32 శాతానికి పెంచి కార్మికులకు న్యాయం చేసిందని, భూగర్భ గనులో పనిచేసి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకునే కార్మికులు ఏసీలను వినియోగించుకోవడానికి ఉచిత కరెంటును అందజేశారని అన్నారు. కంపెనీ లాభాలలో 35 శాతం కార్మికులకు ఇవన్నీ పక్షంలో పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, 11 వార్డు కౌన్సిలర్ జెకె శీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, నాయకులు అబ్దుల్ జబ్బర్,గిన్నారపు రాజేష్,సాతాల హరికృష్ణ, సంద ప్రవీణ్,లలిత పాసి, మునిగంటి శివ, నెమలి నిఖిల్,బి సత్యనారాయణ, పాలడుగు రాజశేఖర్, రామ్ లాల్ పాసి, కోఆప్షన్ సభ్యులు మసూద్ రబ్బు, పూదూరి లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గం ఆదర్శనీయం

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ – ఉన్ – నబీ సందర్భంగా గురువారం కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద అహలే సున్నత్ వల్ జమాత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా లతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, అల్లాహ్ ప్రపంచ శాంతి కోరుతూ చివరి ప్రవక్తగా మహమ్మద్ ఎంపికయ్యాడని, ముస్లింలందరూ అత్యంత పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్ గ్రంథంలో వీటి గురించి పేర్కొనబడిందని తెలిపారు. మహమ్మద్ ప్రవక్తను విశ్వశాంతి కోసం అల్లాహ్ నియమించారని, అందుకే తను జన్మించిన రోజున ఆయనను స్మరించుకుంటూ మిలాద్–ఉన్–నబీ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో యువత ముందుకెళ్ళాలని హిందువులకు భగవద్గీత, క్రిష్టియన్ లకు బైబిల్, ముస్లిం లకు ఖురాన్ బోధించేది శాంతి సందేశమేనని ఆయన అన్నారు.నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర నాయకుడు యెర్రా కామేష్ , మాజీ కౌన్సిలర్, అహలే సున్నతుల్ జమాత్ పట్టణ అధ్యక్షులు రజాక్, ప్రధాన కార్యదర్శి న్యాయవాది సాదిక్ పాషా,మైనారిటీ రాష్ట్ర నాయకులు రహీంఖురేషి, టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, మొత్కూరి ధర్మారావు, మైనారిటీ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహమ్మద్ ఖాన్,ఎండి కరీం పాషా, ఓబీసీ జిల్లా పట్టణ అధ్యక్షులు అల్లుడి.నర్సింహారావు,జయప్రకాష్, మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, అన్వర్, గౌస్, మాజీ కౌన్సిలర్ యూసుఫ్, కౌన్సిలర్ ధర్మారావు, దస్తగీర్, రాజశేఖర్, సురేష్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్య

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 22, 23, తేదీల్లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్స్, డ్రైవర్స్, అండ్ వర్కర్స్, యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య పిలుపుచ్చారు. గురువారం 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చంద్రుగొండ లోని ఆటో వర్కర్స్ యూనియన్ తో అయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 లక్షల మంది మోటర్ రంగంలో కార్మికులు పనిచేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో క్యాబ్ కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించక పోయిన వారు తమ జీవన ఉపాధిని ఆటో రంగం ద్వారా కొనసాగిస్తున్నారన్నారు. నేడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం అందించడంతో ఆటో కార్మికుల పరిస్థితి మరి దయనీయంగా మారిందన్నారు. దీంతో వారు కనీసం ఆటో కిరాయిలు కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తమ హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో



క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ 12000 ఇవ్వాలని , రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20వేల కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలని, ఓలా ఉబర్ రాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్ వెహికల్స్ ను నిషేధించాలని , ఆటో క్యాబ్ మీటర్ చార్జీలను వెంటనే పెంచాలని డిమాండ్ చేసారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, జూలూరుపాడు, విఎం బంజర్, అన్నపరెడ్డిపల్లి, వెళ్లే ఆటో అడ్డాల యూనియన్ నాయకులు, ఓనర్స్, కం డ్రైవర్స్, పాల్గొన్నారు.

# 68వ ఎస్జిఎఫ్ పాఠశాలల మండల స్థాయి క్రీడా పోటీలు

## క్రీడా పోటీల్లో పాల్గొన పాఠశాలల విద్యార్థులు

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 68వ ఎస్జిఎఫ్ పాఠశాలల మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ సమ్మయ్య ముందుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్యాతో కలిసి క్రీడా మాంత్రికుడిగా పేరొందిన మెజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం స్పోర్ట్స్ ఫ్లాగ్ ని ఆవిష్కరణ చేసి అనంతరం విద్యార్థులతో కలిసి క్రీడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు మానసిక స్థితిని పెంచడంతో పాటు ఆందోళన నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి అని కావున విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల, జోనల్ గేమ్ కన్వీనర్ రవిలాదేవి, ఎస్జిఎఫ్ జిల్లా సెక్రటరీ నరేష్, జూనియర్ కళాశాల



ప్రిన్సిపాల్ చిన్యా, పూర్వ విద్యార్థి, సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారుడు గోనెల నాని, సీనియర్ లెక్చరర్ సిహెచ్ నాగేశ్వరరావు, గేమ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విద్యాసాగర్, కొత్తగూడెం పీడీ వేణుగోపాల్ తో పాటు మండలంలోని పలువురు పీడీలు, పీఈటీ లు, ఉపాధ్యాయులు పాల్గొనగా పది ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ ఆటల పోటీల్లో పాల్గొనగ ఒక ప్రైవేట్ (ప్రగతి) పాఠశాలకు చెందిన విద్యార్థులు మాత్రమే పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొన్న సుమారు 200 మంది విద్యార్థులకు, వారి ఉపాధ్యాయ సిబ్బందికి పాఠశాలలోనే భోజన ఏర్పాట్లు చేశారు.

# ఓటర్ల ముసాయిదా జాబితాలో సవరణలు గుర్తించాలి

## రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ సమావేశం

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల అధికారులు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు ఓటర్ల ముసాయిదా జాబితాను 24 గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో ఏర్పాటు చేసారు. ఓటర్ల ముసాయిదా జాబితాలో సవరణలు గుర్తించి మండల అధికారుల దృష్టికి తీసుకురావాలని మండల ఎంపీడీవో బి కరుణాకర్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కరుణాకర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడారు. మండల రాజకీయ పార్టీల నాయకులు ముసాయిదా ఓటర్ల జాబితాలో ఫోటో కూడిన పేర్లను గమనించి,సరి చూసి ఏదైనా సవరణలు ఉంటే తమ దృషికి తేవాలన్నారు. ఈ నెల 21 వ తేది లోపు ఓటరు జాబితాలో మార్పు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. మండల ప్రజలు తమ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల ముసాయిదా జాబితాలో



పేర్లను పరిశీలించుకోవాలన్నారు. జాబితాలో అభ్యంతరములు సెప్టెంబర్ 21 లోపు తెలపాలని ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో కార్యాలయ సూపర్నెండెంట్ తాళ్లూరి రవి, మండల ఎంపీఓ తులసిరామ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాలోత్ మంగీలాల్ నాయక్, గుండె పిన్ని వెంకటేశ్వర్లు, యాసా నరేష్, చావా వెంకట రామారావు, చలమల గోవిందు, తంబర్ల నరసింహారావు, వల్లోజి రమేష్, దెబ్బేందుల సాయి, కొలిపాక వెంకటేశ్వర్లు, రోకటి నరసింహారావు, రామకృష్ణ, మిరియాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాపై పార్టీల అభిప్రాయం తెలియజేయండి ఎంపీడీవో

## నూతన ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో సమావేశం

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామపంచాయతీల వారిగా ప్రదర్శించిన ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను ఈనెల 21వ తేదీలోపు తెలపాలని ఎంపీడీవో బయ్యారం అశోక్ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, నూడెమ్మక్రసీ, టిడిపి, నాయకులతో ఓటరు జాబితా అభిప్రాయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ తమ అభిప్రాయాలను అభ్యంతరాలను తెలిపిన అనంతరం ఈనెల 28వ తేదీన తుది జాబితాను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాన్, అఖిలపక్ష నాయకులు ధారా వెంకటేశ్వరరావు, దారం గోవిందరెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, భోగి కృష్ణ, ఐలూరి



రామిరెడ్డి, ఎస్ కే ఉమర్, పెద్దిని వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లాలో ని ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం పిఆర్ టియు టేకులపల్లి మండల నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం నెల జీతాలపై ఆధారపడి జీవిస్తున్న ఉపాధ్యాయులకు ప్రస్తుత పరిస్థితుల్లో సొంతింటి కల నెరవేరడం చాలా కష్టంగా మారిందని, ఉపాధ్యాయుల ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా ప్రభుత్వం జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, దసరా కానుకగా కనీసం 3 డిఏలతో పాటు 40% ఫిట్మెంట్తో కూడిన పి ఆర్ సి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి, రాష్ట్ర మహిళా కార్యదర్శి బి ఎం విజయనిర్మల, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి రవీందర్, జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్, బి. హీరాలాల్, పీ జి హెచ్ఎంలు ఏ. జగన్ , డి.రామ చందర్ సింగ్, మండల అధ్యక్షులు జి. మోతిలాల్, ప్రధాన కార్యదర్శి బి రమేష్ బాబు , బి.సైదులు, బి.బాలు , ఎం.రమణ, బి.సైదులు , బి లోక్య, టి.బాలాజీ , సిహెచ్.మురళీధర్ రావు, జి.రాందాస్, ఎస్. దశ్రు, బి. శంకర్, రమేష్ , డి పన్నాలాల్, పద్మ , సమ్మయ్య, సీతా రామయ్య, డి. జైల్ సింగ్, సిఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండల పిఆర్‌టియు ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన మండల అధ్యక్షులుగా జి మోతిలాల్, ప్రధాన కార్యదర్శిగా బి.రమేష్ బాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులుగా బి. సైదులు, ఉపాధ్యక్షులుగా బాబా సఫియు ద్దీన్, ఎం. రమణ, అసోసియేట్ అధ్యక్షులుగా బి.బాలు, మహిళా అధ్యక్షురాలిగా బి. హరిప్రియ , మహిళా కార్యదర్శిగా జే. పద్మ , కార్యవర్గ సభ్యులుగా బి.లోక్య ,టి. బాలాజీ ,బి.మంగు లాల్ , పి. రామకళ , జి. రాందాస్, సిహెచ్, మురళీధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## రాజకీయ నాయకులకు ఓటర్ లిస్ట్‌పై అవగాహన సదస్సు



**టేకులపల్లి సూర్య ( మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని ప్రజా పరిషత్ కార్యాలయం లో స్థానిక సంస్థల ఎలక్షన్ ఓటర్ లిస్ట్ గురించి అవగాహన సదస్సు గురువారం మండల అధికారులు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపీడీవో జి.రవీందర్ రావు,ఎంపిఓ.లక్ష్మి గణపతి గాంధీ, అన్ని రాజకీయ పార్టీ ల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులతో మాట్లాడారు. ఓటర్ లిస్ట్ పై ఏమైన సమస్యలు ఉంటే స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి కి, ఎంపీడీవో కార్యాలయం లో రాతపూర్వకంగ ఇవ్వగలరని తెలిపారు .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ , మండల నాయకులు భూక్యా దేవా నాయక్, గుగులోత్ రామ్ చందర్ నాయక్ , బోడ మంగిలాల్ నాయక్, ధర్మపురి బ్రహ్మ చారి, ఇస్లావత్ రెడ్యానాయక్, ఈది గణేష్, బాబు,బాలాజీ ,రవి, సర్దార్, మూడ్ గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** ఈనెల 28 న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి కోరారు. గురువారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాదులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఇన్సూరెన్స్ కంపెనీ కి సంబంధించి సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, ఎస్.వి.రామారావు, జి. రామచంద్ర రెడ్డి, అనుబ్రోలు రాంప్రసాదరావు, భాగం మాధవరావు, ఆర్. విజయ్ కుమార్, మెండు రాజమల్లు పి.నాగేశ్వరరావు, చిరంజీవి రావు, బి.దేవదాస్ అంబటి రమేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో 22, 23 తేదీల్లో ఆటో క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ మహాసభలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల 22, 23 తేదీన జరుగు ఆటో క్యాబ్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు జరగనున్నాయని సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ తెలిపారు. ఈ మహాసభలకు ఆటో కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరుతూ టేకులపల్లి మండల ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రవేశపెట్టడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి దుర్భరంగా మారిందని వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులకు ప్రభుత్వం సంవత్సరానికి రూ 12 వేలు ఇవ్వాలని,రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్స కొత్తగూడెం క్లబ్ లో జరుగు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పెద్ద ఎత్తున ఆటో కార్మికులు తరలిరావాలని రామ్ చందర్ కోరారు.

## బొగ్గు గనుల్లో రక్షణ చర్యల వైఫల్యంపై కెబికెఎంఎస్ ఆగ్రహం





### సీఎంపీఎం పెట్టుబడుల్లో అవినీతిపై సీబీఐ విచారణ చేపట్టింది

### ఈ నెల 19,20తేదీలల్లో అయోధ్యలో ఏబికెఎంఎస్ సమావేశాలు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గన్నుల్లో రక్షణల చర్యల వైఫల్యాల కారణంగా జరుగుతున్న ప్రమాదాలపై బిఎంఎస్ అనుబంధ ఎబికెఎంఎస్ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. రెండు రోజుల పాటు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆయోధ్యలలో జరుగుతున్న సమావేశాలలల్లో బొగ్గు పరిశ్రమలో జరగుతున్న నిర్లక్ష్యంపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. బీఎంఎస్ జాతీయ నాయకులు కె. లక్ష్మారెడ్డి మార్గదర్శనంలలో టికెశ్వరసింగ్ అద్యక్షతన జరుగుతున్న సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రసిడేంట్ రాకేష్‌శర్మ ముఖ్యఅతిధిగా పాల్గొని బొగ్గు పరిశ్రమలో జరుగుతున్న అక్రమాలు అన్యాయాలపై సుదీర్ఘంగా వివరించారు. ఈ నెల 1వ తేదీ నుండి 10తేదీవరకు దేశవ్యాప్తంగా బొగ్గు గన్నుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమాస్యల పరిష్కారానికై నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలను బీఎంఎస్ జాతీయకార్యదర్శి సుధీర్ గుర్డే సుదీర్ఘంగా వివరించారు. సీఎంపీఎఫ్‌లోని అవతకతవకలు, లోపభూయిష్టమైన యాజామాన్య నిర్వహణపై తెలంగాణా హైకోర్టు సమగ్ర విచారణ జరిపించాలని, సీబీఐచే విచారణ జరిపించాలని నోటిసులు జారీచేసిన విషయంపై కూడా సమగ్రంగా చర్చించడం జరిగింది.బొగ్గు గన్నుల్లో రక్షణచర్యల వైఫల్యం కూడా స్పష్టంగా కనిపిస్తుందని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జాతీయ నాయకులు లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో ఏబికెఎంఎస్ జాతీయ కార్యదర్శి పి మాధవనాయక్ ,బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, నాయకులు పాల్గొన్నారు.

## పాల్వంచలో స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమం



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీనివాస్ కాలనీలో గల డిఆర్ సిసి దగ్గర ఏసిఎల్ బి విద్య చందన మొక్కలు నాటారు. అలాగే డిఆర్ సిసి ప్రాసెస్ కంపోస్టు యాడ్ చూసి అక్కడ పనిచేస్తున్న వర్కర్లకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దాకు నాయక్ ,డి ఈ స్వరూప రాణి,మేనేజర్ ఎల్ వి సత్యనారాయణ, ఏఈ రాము, ఎస్ ఐ లక్ష్మణరావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఫరీద్ ,మెప్మా డిఎంసి రాజేష్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, ఇతర మున్సిపల్ సిబ్బంది , మహిళా సంఘాల వారు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయనిధి కోసం కార్మికుల అనుమతి తీసుకోవాలి

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఇటీవల ఆగస్టు నెల చివరి రెండు వారాలు ఉభయ రాష్ట్రాల తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విపరీతమైన వర్షాలు కురిసి వరదలు రావడంతో కొన్ని కుటుంబాలు దీనస్థితికి రావడం జరిగిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. కురిసిన వర్షాల వల్ల ప్రాణ నష్టము, ఆస్తి నష్టం జరిగింది కాబట్టి మానవత దృక్పథంతో సహాయాన్ని చేయాలని ప్రభుత్వం కోరింది. తెలంగాణ ప్రభుత్వం నుండి సింగరేణి యాజమాన్యానికి ఇటీవల వరద బాధితుల సహాయ నిధి కోసం కార్మికుల నుండి ఒక్కరోజు బేసిక్ వేతనము ఇవ్వాలని ప్రభుత్వం రాతపూర్వకంగా కోరింది. దేశంలో ఇలాంటి విపత్కర పరిస్థితులు నెలకొన్నప్పుడు సింగరేణి కార్మికుల నుండి ఒకరోజు బేసిక్ వేతనం రికవరీ చేసి ఇచ్చిన సందర్భాలు మనకు తెలిసినవే. కానీ ఈసారి కార్మికుల నుండి వ్యతిరేకత ప్రారంభమై సంతకాల సేకరణ చేసి కార్మికుని అనుమతి లేకుండా రికవరీ చేయడం వ్యతిరేకిస్తున్నామని అభ్యంతరాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ విషయము సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ కు కార్మికులు దృష్టికి తీసుకురావడంతో దీనిని యాజమాన్యం ఆలోచించాలని కార్మికుని అనుమతి తీసుకొని రికవరీ చేయాలసి సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది.

# గొప్ప విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి, చైర్మన్ ఆనంద్ మహీంద్ర



**హైదరాబాద్, సూర్య (మేజర్‌న్యూస్) :::** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, ఈరోజు కీలక నిర్ణయం తీసుకున్నారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 100 కోట్ల నిధులు కేటాయి స్తున్నట్లు ప్రకటించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు సమావేశం జరిగింది. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, మంత్రి శ్రీధర్ బాబు, కో–చైర్మన్ శ్రీనిరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ యంగ్ ఇండి యా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించిన కీలక అంశా లను పారిశ్రామికవేత్తలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్కిల్స్ యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటుకు కార్పొ రేట్లు ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ తమకు తోచి న విధంగా యూనివర్సిటీకి సహాయం అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి ప్రపంచ స్థాయిలో నైపుణ్యాలు కలిగిన యువతను అందించాలన్న తన ఆలోచనను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపా దనను తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూని వర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా స్వాగతించారు. తెలంగాణ యువతకు నైపుణ్యాలు అందించాలన్న ఈ మహత్తర ఆలోచనను నేరవేర్చడంలో భాగస్వా మ్యం అవ్వడం గర్వంగా ఉంది అన్నారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి గొప్ప విజన్ ఉన్న నాయకు డని కొనియాడారు. ఆయన విజన్‌ను నమ్మి, యూనివ ర్సిటీ బోర్డు చైర్మన్ పదవిని సంతోషంగా స్వీకరించాను అని తెలిపారు. ఈ సమావే శంలో ఈ ఏడాదిలో ప్రారం భించనున్న పలు కోర్సుల వివరాలను పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరిశ్రమ ప్రతినిధులు యూనివర్సిటీ అభివృద్ధి పట్ల పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# తెలుగు విశ్వవిధ్యాలయంకు పోట్టి శ్రీరాముల పేరునే కొనసాగించాలి

### జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధార రమేష్



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలుగు విశ్వవిధ్యాలయం పేరును అమరజీవి పోట్టి శ్రీరాములు పేరును యాధావిధిగా ఉంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధార రమేష్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 4వ తేదీన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ తరుపున ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డిని రాష్ట్ర నాయకులతో కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీన జరగనున్న మంత్రి వర్గ సమావేశంలో తెలుగు విశ్వవిధ్యాలయం పేరు మార్పు విషయంలో ఒక నిర్ణయం తీసుకొనున్నట్లు తమకు సమాచారం ఉందని మంత్రి వర్గ సమావేశంలో విశ్వవిధ్యాలయం పేరును పోట్టి శ్రీరాములు పేరునే కొనసాగించేవిధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలుగు విశ్వవిధ్యాలయానికి ప్రస్తుతం ఉన్న పోట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సూరవరం ప్రతాప్‌రెడ్డి పేరును పెట్టాలని భావించడం సరైంది కాదన్నారు. భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయడంలో సర్గీయ పోట్టీ శ్రీరాములు చేసిన ఆత్మప్పరణ చేసుకోవడం జరిగిందని ఆయన త్యాగానికి గుర్తుగా తెలుగు విశ్వవిద్యాలయానికి పోట్టీ శ్రీరాములు పేరును నామకరణం చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతూ 56రోజులు అమరణనిరహార దీక్ష చేసి ఆత్మబలిదానం గావించారన్నారు. ఆనాటి భారతదేశాన్ని పాలకులు ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా గుర్తించడంతో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహానియుడు శ్రీరాములని కొనియాడారు. పోట్టి శ్రీరాములు ఎదోఓక ప్రాంతానికో రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదని భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడని ఆమహానియుడి జ్ఞాపకార్ధమే తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరును పెట్టుకొని భావితరాలకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తిగా సముచిన రీతిలో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం శ్రీరాములును గౌరవించడం జరిగిందన్నారు. సూరవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణాకు అందించిన సేవలు చీరస్మరణీయమని ప్రతాప్‌రెడ్డిని గౌరవించే క్రమంలోనే పోట్టి శ్రీరాములు పేరును తోలగించడం సరైందికాదని ఆయన తన ప్రకటనలో తెలిపారు.

# జోనల్ గేమ్స్ పేరుతో లక్షల రూపాయల వసూళ్లు

### ఏర్పాట్లు నామమాత్రం : కాంపాటి పృద్వి.





**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** జోనల్ గేమ్స్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసి న్యామమాత్రపు ఏర్పాట్లు చేసి మమ అనిపించుకున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృద్వి విమర్శించారు. ప్రభుత్వ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి హై స్కూల్ లో గురువారం మూడు మండలాల పరిధిలో జోనల్ గేమ్స్ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాంపాటి పృద్వి మాట్లాడుతూ జోనల్ గేమ్స్ పేరుతో కొంతమంది ప్రభత్వ ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని లక్షల రూపాయలు వసూలు చేసి క్రీడలకు హాజరైన విద్యార్థులకు నామ మాత్రపు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ అన్నారు. గుండాల,ఆళ్లపల్లి,ఇల్లందు మండలాల్లో ఉన్న హై స్కూల్స్, సంక్షేమ హాస్టల్స్,ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులకు నేటి నుండి ఇల్లందు పట్టణంలో క్రీడలు ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలన చేస్తే వారు ఘోరంగా నామమాత్రపు ఏర్పాట్లు చేశారో మనకు అర్థమవుతుందని అన్నారు. ఇల్లందు మండల పరిధిలో ఉన్న గిరిజన శాఖ కు చెందిన వసతి గృహాల నుండి భోజనాల ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నట్లు అర్థమవుతుందని, వారు ఏర్పాటు చేసిన భోజనాల నాణ్యత చూస్తే తెలుస్తుందన్నారు. అవసరాలకు తగ్గించి టెంట్లు ఏర్పాటు చేయడం మూలంగా విద్యార్థులు చెట్లు కింద, రహదారుల వెంబడి భోజనాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎండ తీవ్రతగా ఉన్నా కనీసం కూల్ క్యాన్‌ల వాటర్ ఏర్పాటు చేయకుండా రెండు పాత డ్రమ్ములు ఏర్పాటు చేసి ఫ్రీగా వచ్చే మున్సిపల్ వాటర్ తెప్పించుకొని మమా అనిపించే పనికి పూనుకున్నారని తెలిపినారు.విద్యార్థులకు నిలవ నీడ లేకుండా, భోజన నాణ్యత పాటించకుండా త్రాగేందుకు మంచినీరు కూడా ఏర్పాటు చేయక నిర్వాహకులు వసూలు చేసిన డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయని ఆయన ప్రశ్నించారు.ప్రముఖ వ్యాపారవేత్తలు, ఉపాధ్యాయులు, ఎమ్మెల్యేలు ఎమ్మార్వోలు మండల అధికారుల వద్ద డొనేషన్ లు తీసుకోవడం మాత్రమే కాకుండా ఆఖరికి ప్రతి విద్యార్థి వద్ద ఐదు రూపాయల చొప్పున వసూలు చేసిన డబ్బులను విద్యార్థుల కోసం ఎందుకు ఖర్చు పెట్టడం లేదని ప్రశ్నించారు. కొంతమంది ఉపాధ్యాయుల స్వార్థ ప్రయోజనాల వలన క్రీడలకు హాజరైన విద్యార్థులు ఎండలో నడి రోడ్డుపై నిలబడి భోజనాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి గేమ్స్ పరిశీలన చేయాలని, వసూలు చేసిన ప్రతి పైసా లెక్కలను పారదర్శకంగా ఆడిట్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# యూట్యూబ్ ఛానల్స్ - అక్రెడిటేషన్లు " అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం



**హైదరాబాద్ సూర్య (మేజర్ న్యూస్)** రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఇవ్వడానికి విధివిధానాలు, అనుసరించాల్సిన నియమ నిబంధనలు సూచించడానికి , యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపు, తదితర అంశాలపై చర్చించడానికి ఒక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్, సెప్టెంబర్ 23న నిర్వహిస్తున్నామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. "యూట్యూబ్ ఛానల్స్– అక్రెడిటేషన్లు " అంశంపై మీడియా అకాడమీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని సెప్టెంబర్ 23న, బేగంపేటలోని టూరిజం ప్లాజా హోటల్ లో నిర్వహిస్తుంది. ఎడిటర్లు, సీనియర్ జర్నలిస్టులు, నీష్ణాతులు ఈ సమావేశంలో పాల్గొని సంబంధిత విషయాలపై చర్చించి, జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఇవ్వడానికి సూచనలు చేస్తారని అకాడమీ చైర్మన్ చెప్పారు.